ప్రజాశక్తి

మంగళవారం 15 ఏప్రిల్ 2025 | 8 పేజీలు



ఎన్‌టిఆర్



కృష్ణా

అలంకారప్రాయంగా ఎఎంసిలు



• చైర్మన్ల నియామకంలో ప్రభుత్వం తాత్సారం • ఇక్కట్లు ఎదుర్కొంటున్న రైతులు

ప్రజాశక్తి - మైలవరం : ఆరుగాలం కష్టపడి పండించిన పంటలను కొనుగోలు చేసేందుకు వ్యవసాయ మార్కెట్ కమిటీలు ఏర్పడ్డాయి. కానీ ఎన్‌టిఆర్ జిల్లాలో ప్రస్తుతం వ్యవసాయ మార్కెట్ కమిటీలు అలంకారప్రాయంగా ఉన్నాయి. దీంతో రైతులు పండించిన పంటలను కొనేనాథుడు లేక అకాల వర్షాలకు తడిసి తీవ్రంగా నష్టపోతున్నారు. తక్కువ ధరకు దళారులకు అమ్ముకోవాల్సిన పరిస్థితి నెలకొంది. ఎన్టీఆర్ జిల్లాలో వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గాల నియామకంలో ప్రతిష్టంభన కొనసాగుతోంది. ఆరుగాలం కష్టించి పండించిన పంటలను అమ్ముకోవడానికి రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించేందుకు ఏర్పాటు చేసినవే వ్యవసాయ మార్కెట్ కమిటీలు. ఆ కమిటీలు చైర్మన్లు లేక నిరుపయోగంగా మారుతున్నాయి. కమిటీ ఏర్పాటు చేయడంలో పాలకులు మేనమేషాలు లెక్కిస్తూ కాలయాపన చేయటంతో రైతులు కనీస సౌకర్యాలు అందక తీవ్రంగా నష్టపోతున్నారు. రైతులు పత్తి, మొక్కజొన్నలను మార్కెట్ యార్డులకు తీసుకొస్తే కొనేనాథుడు లేకపోవడంతో ఇటీవల కురిసిన అకాల వర్షాలకు మొక్కజొన్నలు తడిసి రైతులు తీవ్రంగా నష్టపోయారు.

ఎన్టీఆర్ జిల్లాలో మైలవరం, నందిగామ, జగ్గయ్యపేట, గొల్లపూడి, కంచికచర్ల, తిరువూరు మార్కెట్ కమిటీలున్నాయి. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది కావస్తున్నా నేటికీ జిల్లాలో మార్కెట్ కమిటీలకు చైర్మన్లను నియమించలేదు. దీంతో రైతుల నుండి తీవ్ర విమర్శలు ఎదుర్కొంటున్నారు. ఉగాది నాటికి ఎఎంసి చైర్మన్ల నియామకం పూర్తి చేయాలని నిర్ణయించారు. దీనిలో భాగంగా గత నెలలో కొన్ని జిల్లాల్లో చైర్మన్లను నియమించారు. ఎన్‌టిఆర్ జిల్లాలో (మిగతా 2లో)





బందరులో అంబేద్కర్‌కు నివాళులర్పిస్తున్న మంత్రి కొల్లు రవీంద్ర, విజయవాడ 61వ డివిజన్‌లో నివాళులర్పిస్తున్న కెవిపిఎస్ రాష్ట్ర కార్యదర్శి మాల్యాద్రి

అంబేద్కర్‌కు ఘన నివాళి

భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 134వ జయంతి ఉత్సవాలను ఉమ్మడి కృష్ణాజిల్లా వ్యాప్తంగా సోమవారం ఘనంగా నిర్వహించారు. పలువురు మంత్రులు, ఎంఎల్‌ఎలు, కలెక్టర్లు, అధికారులు అంబేద్కర్‌కు ఘన నివాళు లర్పించారు. బందరులో మంత్రి కొల్లు రవీంద్ర, విజయవాడలో ఎన్‌టిఆర్ జిల్లా ఇన్చార్జి మంత్రి సత్యకుమార్‌యాదవ్ అంబేద్కర్‌కు నివాళులర్పించారు. సిపిఎం, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నాయకులు అంబేద్కర్‌కు ఘన నివాళు లర్పించారు. గన్నవరంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ అంబేద్కర్ నేటి తరానికి ఆదర్శప్రాయంగా నిలిచారన్నారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన వ్యక్తి అంబేద్కర్ అని కొనియాడారు.

...వార్తలు లోపలి పేజీల్లో

సముద్రంలో వేటకు విరామం

• నేటి నుంచి జూన్ 14 వరకు అమలు

• కృష్ణాజిల్లాలో 13,789 మత్స్య కుటుంబాలపై ప్రభావం

ప్రజాశక్తి-కృష్ణాప్రతినిధి

సముద్రంలో మత్స్యసంపద పెరిగేందుకు వేసవిలో అనుకూలమైన వాతావరణం ఉంటుంది. మత్స్య ఉత్పత్తుల పెరుగుదలకు సముద్రంలో వేటకు ప్రభుత్వం ఎప్పటిలాగానే విరామం ప్రకటించింది. ఈ నెల 15వ తేదీ నుంచి జూన్ 14వ తేదీ వరకు 61 రోజుల పాటు వేటకు విరామం ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. వేట నిషేధంతో మర పడవలు సముద్రంలో వేటకు వెళ్లకూడదు. బోట్లు వేటకు వెళ్లకుండా మెరైన్ పోలీసులు, తీర రక్షణ దళ విభాగం సమిష్టిగా పర్యవేక్షిస్తాయి. వేట నిషేధం ఉల్లంఘించి సముద్రంలోకి వెళ్లే బోట్లకు రూ.2,500 జరిమానా విధిస్తారు.




సముద్ర ఉత్పత్తులను స్వాధీనం చేసుకుంటారు. ఈ క్రమంలోనే కృష్ణాజిల్లాలో వేటపై ఆధారపడి జీవిస్తున్న మత్స్యకార కుటుంబాలకు ప్రభుత్వం భృతి చెల్లింపుపైనా చర్చ మొదలైంది.

మచిలీపట్నం, నాగాయలంక, కోడూరు, కృత్తివెన్ను మండలాల పరిధిలో (మిగతా 2లో)

స్పోర్ట్స్ సిటీకి భూములు పరిశీలన

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం

రాష్ట్ర రాజధాని అమరావతిలో అంతర్జాతీయ ప్రమాణాలతో స్పోర్ట్స్ సిటీ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇందుకు కావాల్సిన భూములను ఎపి మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలప్‌మెంట్ శాఖ మంత్రి పి.నారాయణ, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ జి.లక్ష్మీశ, మైలవరం, విజయవాడ సెంట్రల్ ఎంఎల్‌ఎలు వసంత వెంకట కృష్ణప్రసాదు, బొండా ఉమామహేశ్వరరావు సోమవారం పరిశీలించారు. ఇబ్రహీంపట్నం మండలంలోని జూపూడి పంచాయతీ పరిధిలోని చిన్న లంకలో, గుంటూరు జిల్లా (మిగతా 2లో)



జూపూడిలో భూముల వివరాలు తెలుసుకుంటున్న మంత్రి నారాయణ

మిల్లర్లు నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు

• రైతులకు నష్టం కలిగిస్తే సహించం • పౌర సరఫరాల శాఖ మంత్రి మనోహర్

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం

రైతుకు కష్టం, నష్టం కలిగితే సహించేది లేదని, నిబంధనలు ఉల్లంఘించే మిల్లులను డీ ట్యాగ్ చేస్తామని, అవసరమైతే ఇతర జిల్లాల మిల్లర్ల ద్వారా సేకరిస్తామని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. గొల్లపూడి మార్కెట్‌యార్డులోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ లక్ష్మీశ, ఎంఎల్‌ఎ వసంత వెంకటకృష్ణప్రసాద్‌లతో కలిసి మంత్రి సోమవారం పరిశీలించారు. రాయనపాడు, పైడూరుపాడుల్లో పర్యటించి ధాన్యపు రాశుల్ని పరిశీలించి రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఖరీఫ్‌లో కనీవినీ రీతిలో దాదాపు 38 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రూ.8,300 కోట్లతో ఆరు లక్షల మంది రైతుల నుంచి కొనుగోలు చేశామన్నారు. 24 గంటల్లోపే ధాన్యం సొమ్ము నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేశామన్నారు. బుడమేరు వరదల కారణంగా నష్టపోయిన రైతులకు సంబంధించి దాళ్వా పంట ఆలస్యమైనందున ఈ-పంటలో నమోదైన ఖరీఫ్‌ని రబీలోకి వచ్చేలా వెసులుబాటు కల్పించాలని ఎంఎల్‌ఎ కృష్ణప్రసాద్ విజ్ఞప్తి చేశారని, ఈ మేరకు వెంటనే అధికారులను అప్రమత్తం చేసి ఆ మేరకు వెసులుబాటు కల్పించినట్లు తెలిపారు. ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర మేరకు మిల్లర్లు ధాన్యం సేకరించడం లేదని, అదేవిధంగా తరుగు పేరిట అధిక కోతలు విధిస్తున్నట్లు కొందరు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని, పరిస్థితిని స్వయంగా తెలుసుకునేందుకు క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్నట్లు తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించే మిల్లర్లపై చట్టపరంగా కఠినంగా వ్యవహరిస్తామని తెలిపారు. రైతులు ఆర్‌ఎస్‌కె ద్వారా తమ ధాన్యాన్ని మద్దతు ధరకే అమ్ముకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో విజయవాడ ఆర్డీవో కావూరి చైతన్య, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ ఎం.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



ధాన్యాన్ని పరిశీలిస్తున్న మంత్రి నాదెండ్ల మనోహర్

మొదటిపేజీ తరువాయి

సముద్రంలో వేటకు విరామం

111 కిలోమీటర్లు సముద్ర తీర ప్రాంతం విస్తరించి ఉంది. 2,807 మర బోట్లపై సముద్రంలో వేట సాగుతోంది. 10,06,189 మెట్రిక్ టన్నుల మత్స్య సంపద ప్రతి ఏటా ఇతర ప్రాంతాలకు ఎగుమతి అవుతోంది. జిల్లాలో 13,789 మంది మత్స్యకారులు సముద్రంలో వేటపై ఆధారపడి జీవిస్తున్నారు. వేట నిషేధ కాలంలో మత్స్యకార కుటుంబానికి 2023 వరకు ప్రతి ఏటా రూ.10 వేలు భృతిని మత్స్యకార భరోసా పేరుతో ప్రభుత్వం అందించింది. వేట నిషేధ కాలానికి మత్స్యకారులకు రూ.20 వేలు భృతి ఇస్తామని కూటమి నేతలు ఎన్నికల్లో హామీ ఇచ్చారు. 2024లో వివిధ కారణాలను చూపుతూ మత్స్యకార భరోసాను నిలిపివేశారు. ప్రభుత్వం వేట నిషేధంతో భృతి కోల్పోయిన కుటుంబాలు ప్రభుత్వ సాయం అందక తీవ్ర ఇబ్బందులకు గురయ్యాయి. అప్పులు చేసుకుని జీవించాల్సి వచ్చింది. ఈ ఏడాది నిషేధకాల భృతి చెల్లిస్తామని ప్రభుత్వం ప్రకటించింది. భృతికి అర్హులైన మత్స్యకారులను గుర్తించడానికి మార్గదర్శకాలను విడుదల చేయలేదు. ఈ నేపథ్యంలో త్వరితగతిన తమకు భృతి అందించేందుకు చర్యలు తీసుకోవాలని బోట్లపై ఆధారపడి జీవిస్తున్న మత్స్యకార కుటుంబాలు ప్రభుత్వాన్ని కోరుతున్నాయి.

అలంకారప్రాయంగా ఎఎంసిలు

కేవలం తిరువూరు మార్కెట్ కమిటీకి మాత్రమే చైర్‌పర్సన్ నియామకం జరిగింది. రేగళ్ల లక్ష్మీ అనిత ఎఎంసి చైర్‌పర్సన్ పదవిని దక్కించుకున్నారు. మిగిలిన మార్కెట్ కమిటీలకు మాత్రం నియామకం జరగలేదు. దీంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గౌరవ చైర్మన్లుగా స్థానిక శాసనసభ్యులు ఉంటారు. చైర్మన్, వైస్ చైర్మన్‌తోపాటు మరికొంతమంది సభ్యులుగా ఉంటారు. ఏ ప్రభుత్వం అధికారంలో ఉంటే ఆ ప్రభుత్వమే నామినేటెడ్ పద్ధతిలో చైర్మన్లను నియమిస్తుంటుంది. వీరి పదవీ కాలం ఏడాది ఉంటుంది. పదవీకాలం పూర్తవుతున్న సమయంలో మళ్లీ పొడిగించుకుని మరో ఏడాది వరకు కొనసాగవచ్చు. రాను రాను ఎఎంసి చైర్మన్ పీఠంకాస్త రాజకీయాలతో ముడిపడి ఉండటంతో రైతులను పట్టించుకునే వారే లేరని విమర్శలు వస్తున్నాయి. రైతులు పండించిన పంటలను పొలాల నుంచి రవాణా చేసుకోవడానికి లింక్ రోడ్లు ఏర్పాటు చేయాల్సి ఉంది. అలాగే పశువైద్య శిబిరాలను నిర్వహించాల్సి ఉంది. కానీ నిర్వహణ ఖర్చు ఎక్కువ కావడంతో చేతులెత్తేస్తున్నారు. దీంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. రైతు సంక్షేమం కోసం ఏర్పాటుచేసిన ఎఎంసిలు అలంకారప్రాయంగా దర్శనమిస్తున్నాయి.

వెంటనే ఎఎంసి చైర్మన్లను నియమించాలి

వజ్రాల వెంకటరెడ్డి. రైతు సంఘం మైలవరం మండల అధ్యక్షులు



ఎఎంసిలకు చైర్మన్లు లేకపోవడంతో దళారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. రైతుల కోసం ఏర్పాటుచేసిన ఎఎంసిలు అలంకార ప్రాయంగా మారుతున్నాయి. వీరి నియామకంలో ప్రభుత్వ నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది. వెంటనే ఎఎంసిలకు చైర్మన్లను ప్రభుత్వం నియమించాలి.

రైతులు నష్టపోతున్నారు

వేమిరెడ్డి కృష్ణారెడ్డి, రైతు, మంగాపురం



మైలవరం మార్కెట్ యార్డ్‌కు పాలకవర్గం లేకపోవడంతో ఈ ఏడాది రైతులు తీవ్రంగా నష్టపోయారు. మార్కెట్ యార్డు ఆవరణలో మొక్కజొన్నలు ఆరబోసుకొని ఎదురుచూడాల్సిన పరిస్థితి వచ్చింది. ఇటీవల కురిసిన అకాల వర్షానికి మొక్కజొన్నలు తడిసిపోయాయి. దీంతో పెట్టిన పెట్టుబడులు కూడా రాని పరిస్థితి ఏర్పడింది. అందువల్ల వెంటనే ఎఎంసిల పాలకవర్గాన్ని ఏర్పాటు చేయాలి. రైతుల సంక్షేమానికి ఏర్పాటుచేసిన ఎఎంసిలు నిరుపయోగంగా ఉండకూడదు.

స్పోర్ట్స్ సిటీకి భూములు పరిశీలన

తాడికొండ నియోజకవర్గం పెద్దలంకలో లంక భూములను పరిశీలించి స్పోర్ట్స్ సిటీ ఏర్పాటుకు సాధ్యాసాధ్యాలను చర్చించారు. నదీ ప్రవాహానికి ఆటంకం లేకుండా మెరకగా ఉన్న భూములను సేకరించడానికి చర్యలు చేపట్టే క్రమంలో అన్ని పరీక్షలు నిర్వహించనున్నారు. ఇందుకు హైలెవల్ కమిటీ వేసి మరో 30 రోజుల్లో నివేదికను ఇవ్వాలని కలెక్టర్‌ను మంత్రి నారాయణ ఆదేశించారు. నివేదికను సిఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి తుది నిర్ణయం తీసుకుంటామని మంత్రి నారాయణ వెల్లడించారు. మైలవరం ఎంఎల్ఎ వసంత వెంకట కృష్ణప్రసాద్ మాట్లాడుతూ సిఎం చంద్రబాబునాయుడు క్రీడా రంగానికి పూర్వవైభవం తీసుకురావడానికి కృషి చేస్తున్నారన్నారు. గ్రామస్థాయి నుంచి క్రీడలను ప్రోత్సహిస్తూ, క్రీడాకారుల్లోని ప్రతిభను వెలుగులోకి తెచ్చేందుకు ప్రత్యేక దృష్టి పెట్టారన్నారు. రాజధాని అమరావతిలో వందల ఎకరాల స్థలంలో స్పోర్ట్స్ సిటీ, స్పోర్ట్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేయడానికి ప్రణాళికలు రూపొందించబడ్డాయని వెల్లడించారు. అమరావతి స్పోర్ట్స్ సిటీలో అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం కూడా నిర్మించనున్నట్లు పేర్కొన్నారు. క్రీడా విశ్వవిద్యాలయం అథ్లెట్ల నైపుణ్యాలను మెరుగుపర్చడంపైనే కాకుండా సహాయక సిబ్బంది, ఫిజియోథెరపిస్టులు, కోచ్‌లు ఇతరులకు శిక్షణ ఇవ్వడంపైనా దృష్టి సారిస్తుందన్నారు. వీటన్నింటి ఏర్పాటుతో ఈ ప్రాంతం శరవేగంగా అభివృద్ధి చెందుతుందన్నారు.

అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతిఒక్కరు కృషి చేసిన నాడే ఆయనకు నిజమైన నివాళి అర్పించినట్లు అవుతుందని రాష్ట్ర గనులు భూగర్భవనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 జయంతి వేడుకలు సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సోమవారం మచిలీపట్నంలో ఘనంగా జరిగాయి. తొలుత లక్ష్మీ టాకీస్ సెంటర్లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి మంత్రి కొల్లు రవీంద్ర, ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణ రావు, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం దళిత జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో హెల్ప్ హాస్పిటల్ విజయవాడ వారి సహకారంతో ఎన్ కన్వెన్షన్ హాలులో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని రాష్ట్ర మంత్రి ఆర్టీసీ చైర్మన్, జిల్లా కలెక్టర్ తో కలిసి ప్రారంభించారు. తదుపరి జిల్లా పరిషత్ సమావేశ హాలులో అంబేద్కర్ జయంతి వేడుక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

కలెక్టర్, సిపి నివాళి

ప్రజాశక్తి-విజయవాడ: బాబా సాహెబ్ డా. బీఆర్ అంబేద్కర్ 134వ జయంతి ఉత్సవాల సందర్భంగా విజయవాడలోని స్వరాజ్ మైదాన్ (అంబేడ్కర్ స్మృతివనం)లోని 125 అడుగుల ఎత్తయిన డా. బీఆర్ అంబేడ్కర్ విగ్రహం వద్ద సోమవారం జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ పూల మాలలు ఉంచి ఘన నివాళులు అర్పించారు. బాబా సాహెబ్ దేశానికి అందించిన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ సామాజిక అసమానతలను రూపుమాపేందుకు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి, జీవన ప్రమాణాలు పెంచేందుకు బాబా సాహెబ్ చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి కె.శ్రీనివాస శిరోమణి, విజయవాడ నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ డి.చంద్రశేఖర్ పాల్గొన్నారు.

ఎన్‌టిఆర్ జిల్లా సిపి ఎస్.వి.రాజ శేఖర బాబు, ఇతర పోలీస్ అధికారులతో కలిసి ముందుగా బి. ఆర్. అంబేద్కర్ స్మృతివనంలో బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించారు. అనంతరం పోలీస్ కమీషనర్ వారి కార్యాలయంలో బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించి, ఆయన దేశానికి అందించిన సేవలను గుర్తు చేశారు.

ప్రజాశక్తి
జిల్లా వార్తలు
3
మంగళవారం 15 ఏప్రిల్ 2025

బిఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ


మచిలీపట్నంరూరల్ మండలంలో మాట్లాడుతున్న మంత్రి


ఉంగుటూరు మండలంలో విగ్రహం ప్రారంభిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి మచిలీపట్నం రూరల్ : అత్యంత వెనుకబడిన ప్రాంతంలో పుట్టిన వ్యక్తుల్ని సైతం రాష్ట్రపతి కుర్చీపై కూర్చోబెట్టిన ఘనత డా.బి ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగానిదేనని రాష్ట్ర గనులు భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు.మచిలీపట్నం మండలంలోని కరగ్రహారంలో నూతనంగా ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణరావు,ఎంపి వి బాలశౌరి తో కలిసి సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ లాంటి మహనీయుని విగ్రహాన్ని ప్రతి గ్రామంలో ఏర్పాటు చేసుకోవాలని, వారి స్ఫూర్తిని తప్పకుండా ఆచరించాలని పిలుపునిచ్చారు. సామాన్యులకు స్వేచ్ఛనివ్వడం కోసం అంబేద్కర్ అహర్నిశలు శ్రమించారన్నారు.విద్య, ఉద్యోగాలు, సామాజిక న్యాయం, రాజకీయ అవకాశాలు కల్పించడం కోసం అంబేద్కర్ రాజ్యాంగ రచన సమయంలో ప్రత్యేక శ్రద్ధ చూపారన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-ఉంగుటూరు :** మండలంలోని లంకపల్లి గ్రామంలో సోమవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా ఉంగుటూరు ఎస్సై యు గోవింద్, రిటైర్డ్ ఎంపీడీవో వి ఏ విజయ్ కుమార్, ఎంపీపీ వి సరోజిని, గ్రామ సర్పంచ్ కె సుజాత లు గ్రామస్తుల సమక్షంలో అంబేద్కర్ విగ్రహాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కే అశోక్, గుండె ప్రసాద్, కైలే ప్రభాకరరావు, కె రమేష్ కైలే మిఖాయిల్, కొప్పుల అశోక్, వెన్న మోషే తదితరులు పాల్గొన్నారు.

ఆర్ట్ కాంపిటీషన్‌లో బందరు విద్యార్థికి ద్వితీయ స్థానం



ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్ : ఆల్ ఇండియా యూత్ చిల్డ్రన్ ఆర్ట్ కాంపిటీషన్ ఎగ్జిబిషన్‌లో కృష్ణాజిల్లా బందరు విద్యార్థి బొర్రా పరశురామ్ ఉత్తమ ప్రతిభను కనపర్చి ప్రముఖుల ప్రశంసలు అందుకున్నాడు. సిల్వర్ మెడల్ సాధించి దేశంలో రెండవ స్థానంలో నిలిచాడు. గత నెలలో విజయవాడలో నిర్వహించిన ఆల్ ఇండియా యూత్ చిల్డ్రన్ ఆర్ట్స్, కాంపిటీషన్ ఎగ్జిబిషన్‌లో బందరు నిర్మల పాఠశాల నుండి రెండవ తరగతి చదువుతున్న బొర్రా పరశురాం పాల్గొనీ, ఈ కాంపిటీషన్ లో ద్వితీయ స్థానం సాధించినందుకు ఆల్ ఇండియా యూత్ చిల్డ్రన్ ఆర్ట్, కాంపిటీషన్ ఎగ్జిబిషన్ యాజమాన్యం సిల్వర్ మెడల్ తో సత్కరించి సర్టిఫికెట్ ను అందించారు. ఈ ఘనత సాధించినందుకు బొర్రా పరశురాం ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు, తెలుగుదేశం పార్టీ బిసి నాయకుడు కొనకళ్ళ జగన్నాధ రావు విద్యార్థి ను అభినందించారు.


విరాళం అందిస్తున్న దృశ్యం

స్వచ్ఛ చల్లపల్లికి విరాళం

ప్రజాశక్తి-చల్లపల్లి : సాధనకు, అభివద్ధి సుందరీ కరణ పనులు చేస్తున్న మనకోసం మనం ట్రస్ట్ కు విశ్రాంత పిఈటి దాసరి రామ్మోహన్రావు లక్ష రూపాయలు విరాళం అందజేశారు. సోమవారం 3443వ రోజు స్వచ్ఛ సేవలో పాల్గొన్న ఆయన స్వచ్ఛ కార్యకర్తల సేవలను అభినందించారు. భార్య నాలుగవ వర్ధంతి సందర్భంగా విరాళాన్ని ట్రస్ట్ సభ్యులు రామారావుకు అందించారు. స్వచ్ఛ చల్లపల్లి సారథి డాక్టర్ డి ఆర్ కె ప్రసాద్, డాక్టర్ పద్మావతి,సర్పంచ్ పైడిపాముల కష్ణకుమారి, డాక్టర్ మాలంపాటి గోపాలకష్ణయ్య, ఏంటమ్మా తదితరులు పాల్గొన్నారు.

చింత చిన్నికి పరామర్శ

ప్రజాశక్తి-మచిలీపట్నంఅర్బన్ : మచిలీపట్నం నగర పరిధిలోని ఉలిన్గపాలెం మాజీ వార్డ్ కౌన్సిలర్ చింత చిన్ని ని సోమవారం ఆయన నివాసం వద్ద మచిలీపట్నం నగరపాలక సంస్థ కమిషనర్ చోడే వీర వెంకట సత్య బాపిరాజు పరామర్శించారు ఈనెల మొదటి వారంలో చిన్ని తల్లి చింతా భాగ్యలక్ష్మి అమరుల య్యారు. కమిషనర్ చిన్ని కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. చింత భాగ్యలక్ష్మి అకాల మరణానికి చింతిస్తూ ఆమెకు శాంతి కలగాలని ప్రార్థించారు.

రామారావుకు సన్మానం

ప్రజాశక్తి చల్లపల్లి : ఉగాది, అంబేద్కర్ జయంతి సందర్భంగా జిసిస్ వల్లూరి ఫౌండేషన్ వారిచే జాతీయ బంగారు నంది అవార్డు అందుకున్న ప్రముఖ రంగస్థల నటుడు రామారావును సోమవారం స్నేహితులు సన్మానించారు. ఎస్ ఆర్ వై ఎస్ పి జూనియర్ కళాశాల 1980-1981 బ్యాచ్ మిత్రులు మిక్కిలినేని మధు అన్నవరపు పాండురంగారావు నేతత్వంలో రామారావును సన్మానించి అభినందనలు తెలిపారు.



అంబేద్కర్‌కు కొవ్వొత్తులతో నివాళి

ప్రజాశక్తి-బంటుమిల్లి : భారతదేశ లౌకిక రాజ్యాంగాన్ని కాపాడాలని కోరుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద కొవ్వొత్తులతో నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు, రైతు సంఘం, మత్స్య కార్మిక సంఘం జై భీమ్ సంఘం ముస్లిం నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐటియు మండల కార్యదర్శి మాజీ టి శివ శ్రీనివాసరావు మాట్లాడుతూ బిజెపి భారతదేశ రాజ్యాంగాన్ని విచ్చిన్నం చేయాలని మనో వాదాన్ని తీసుకురావాలని చూస్తుందని, లౌకికవాదులు అంతా రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. మత్స్య కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు కొల్లాటి శ్రీనివాసులు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి గౌరిశెట్టి నాగేశ్వరావు, జై భీమ్ నాయకులు మోహన్ రావు, మహమ్మద్ అక్బర్, పరుచూరి ధనశ్రీ, బొడ్డు నాగరాజు పాల్గొన్నారు


చెక్కులు అందిస్తున్న మంత్రి కొల్లు రవీంద్ర

సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : పేదలకు కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. మచిలీపట్నంలోని కార్యాల యంలో సోమవారం 19 మందికి రూ.16.68 లక్షల విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. ఇప్పటి వరకు మొత్తం 125 మందికి రూ.1,81,71,780 ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఆర్థిక తోడ్పాటు అందించడం జరిగిందన్నారు. పేదలకు సేవ చేయడాన్ని మించిన భాగ్యం లేదన్నారు.



ఐవిఎం సురేష్ సేవలు ప్రశంసనీయం : ఎస్‌పి

ప్రజాశక్తి మచిలీపట్నం అర్బన్ : ఐవీఎం ట్రస్ట్ ప్రెసిడెంట్ డాక్టర్ వేములపల్లి సురేష్ సేవలు ప్రశంసనీయమని కృష్ణా జిల్లా ఎస్.పీ ఆర్. గంగాధరరావు కొని యాడారు. జిల్లా విశ్రాంత పోలీస్ అధికారుల సంక్షేమ సంఘానికి ఇటీవల రూ.రెండు లక్షలు విరాళం అందించిన చల్లపల్లి మండలం పురిటిగడ్డకు చెందిన ఐవీఎం ట్రస్ట్ ప్రెసిడెంట్ డాక్టర్ వేములపల్లి సురేష్ ను జిల్లా ఎస్.పీ గంగాధర్ అభినందించి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధి వేములపల్లి స్వితిన్ రాస్, విశ్రాంత పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు కే.హరి రాజేంద్రబాబు, ఉపాధ్యక్షులు పీ.శ్రీనివాసరావు, కోశాధికారి ఎల్.రాంబాబు, సభ్యులు ఎన్.వెంకటేశ్వరరావు, పీ.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.



జగ్జీవన్‌రామ్ విగ్రహ నిర్మాణానికి భూమిపూజ

ప్రజాశక్తి చల్లపల్లి : స్వాతంత్ర సమరయోధుడు మాజీ ఉప ప్రధాని బాబు జగజ్జీవన్ రామ్ నూతన విగ్రహ నిర్మాణానికి స్థానిక దళితవాడ వద్ద సోమవారం భూమి పూజ ఘనంగా నిర్వహించారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శులు కొనకళ్ల బుల్లయ్య, గొట్టిపాటి రామకష్ణ ప్రసాద్, నియోజకవర్గ పరిశీలకులు కనకపర్తి శ్రీనివాసరావు,పీసీ చైర్మన్ దేవబోయిన వెంకటేశ్వరరావు,స్థానిక నేతలతో కలిసి భూమి పూజ చేశారు. జడ్పిటిసి రాజుల పార్టీ కళ్యాణి, మండల టిడిపి అధ్యక్షుడు మొర్ల రాంబాబు, ఎంపీపీ కోట విజయరాధిక, సర్పంచ్ కష్ణకుమారి, ఎన్.దిలీప్ కుమార్, ఏఎంసీ చైర్మన్ తోట కనకదుర్గ, వైస్ ఎంపీపీ పిట్ట వెంకటేశమ్మ, ఎంపీటీసీ స్వప్న, ముఖ్య నేతలు సజ్జా చలపతిరావు పాల్గొన్నారు.

క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

ప్రజాశక్తి-గన్నవరం : స్థానిక జిల్లాపరిషత్ స్కూల్ కూడలిలో అంబేద్కర్ యూత్ వారు నిర్వహిస్తున్న జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ను సోమవారం గన్నవరం సిఐ శివప్రసాద్ ప్రారంభించారు.ఈ సందర్భంగా శివప్రసాద్ మాట్లాడుతూ యువకులలో పోటీ తత్వాన్ని పెంపొందించడానికి క్రీడలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. వేసవి సెలవులు కావడంతో విద్యార్థులు,యువత వ్యసనాలు పెడుదోవ పట్టకుండా ఇలాంటి టోర్నీలు దోహదం చేస్తాయని 35 టీంలతో ఇంత చక్కని ఈవెంట్ నిర్వహిస్తున్న అంబేద్కర్ యూత్ వారిని అభినందించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వేము రాధా కష్ణ, ఎంపీటీసీ షేక్ మున్నీ, గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పాలడుగు మల్లిఖార్జునరావు, తెలుగుయువత రాష్ట్ర కార్యదర్శి కొసరాజు సాయిరామ్.పాల్గొన్నారు.



చలివేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-కోడూరు : ఎండలు ముదురుతున్న నేపథ్యంలో కోడూరు గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో స్థానిక గొల్లపాలెం వెళ్లే బస్ స్టాప్ వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని గ్రామపంచాయతీ సర్పంచ్ వెన్న షైనీ ప్రారంభించారు. గ్రామపంచాయతీ కార్యదర్శి బండే శేషగిరిరావు తో పాటు సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.



మజ్జిగ పంపిణీ

ప్రజాశక్తి-చల్లపల్లి : చల్లపల్లి వాసవి క్లబ్ ఆధ్వర్యంలో వేరువేరు ప్రాంతంలో మజ్జిగ పంపిణీ ప్రారంభించారు. నంబూరు సుబ్రహ్మణ్యం షాపు వద్ద కొల్లిపర నరేంద్ర అన్నవరపు రామ మోహన్ దాతలు సహకారంతో మజ్జిగ పంపిణీని అద్దేపల్లి హెూటల్ వద్ద,మరో పంపిణీ కేంద్రాలను క్లబ్ అధ్యక్షురాలు మాజేటి అమరవాణిని కార్యదర్శి గోళ్ళ వెంకటరత్నం అద్దేపల్లి సాయి లక్ష్మిలో ప్రారంభించారు. మజ్జిగ పంపిణీతో పాటు ఉచిత తాగునీటిని అమత ధార పేరుతో సుబ్రహ్మణ్యం గుప్త మినరల్ వాటర్ ను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. గోళ్ల ద్రోణ పూర్ణచంద్రరావు, మాజేటి పాండురంగారావు పాల్గొన్నారు.



అగ్నిమాపక వారోత్సవాలు ప్రారంభం

ప్రజాశక్తి - కంచికచర్ల : కంచికచర్ల అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో అగ్నిమాపక వారోత్సవాలను స్థానిక ఫైర్ స్టేషన్‌లో సోమవారం సర్పంచ్ వేల్పుల సునీత ప్రారంభించారు. ముందుగా డాక్టర్ బిఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వారోత్సవాలలో భాగంగా జెండా ఎగురవేసి, వారోత్సవాలకు సంబంధించిన పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ ఫైర్ ఆఫీసర్ టి.శ్రీనివాసరావు, సిబ్బంది కె.ప్రవీణ్ కుమార్, కె.జయరాం, జి.శేఖర్ బాబు, ఎం.శ్రీనివాసరావు, ఎం.అశోక్, షేక్ తాజుద్దీన్, బి.సంజయ్ వర్మ, జి.రాజశేఖర్, జీవి నరస్వయ్య, షేక్ సుభాని, ఎస్ శ్రీనివాస్, జి.జీవన్, తదితరులు పాల్గొన్నారు.

జగ్గయ్యపేట : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తు స్పందన మరియు అగ్నిమాపక సేవల శాఖ ఆధ్వర్యంలో ఈనెల 14 నుండి 20 వరకు జరిగే అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా పట్టణంలో ఫైర్ స్టేషన్‌లో సోమవారం ఏర్పాటుచేసిన అగ్నిమాపక వారోత్సవాలలో ముఖ్యఅతిథిగా శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీరాం సుబ్బారావు పాల్గొని రిబ్బన్ కటింగ్ చేసి, జండా ఊపి వారోత్సవాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు, అగ్నిమాపక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విస్సన్నపేట : విసన్నపేట స్థానిక అగ్నిమాపక కేంద్రం నందు అగ్నిమాపక వారోత్సవాలు పురస్కరించుకొని 2025వ సంవత్సరం వారోత్సవాలు ప్రారంభించారు. ఈ వారోత్సవాలు ఏప్రిల్ 14 తారీకు నుండి 20 తారీకు వరకు జరుగుతాయని ఫైర్ ఆఫీసర్ తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక విస్సన్నపేట అగ్నిమాపక కేంద్రములో మొదటి రోజులో బాగంగా విస్సన్నపేట మండల ఉప తహసిల్దార్ (రీ సర్వే) విజయ భాస్కర్ "అగ్ని సురక్షిత భారత దేశానికి ఐక్యమవ్వండి" అను నినాదముతో కూడిన కరపత్రతాలు, బ్యానర్లను ప్రారంభించారు. అనంతరం అగ్ని మాపక శాఖకు సంబందించిన వివిధ రకముల పరికరములను సిబ్బంది పనితీరును ఆయనకు, ప్రజలకు సిబ్బంది వివరించారు. అనంతరం శ్రీ విజయ భాస్కర్ పచ్చ జండా ఊపి అగ్నిమాపక వారోత్సవాలను ప్రారంభించారు. అగ్ని మాపక సిబ్బంది, అధికారులు స్థానిక బస్ స్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించి కరపత్రములను ప్రజలకు అందచేస్తూ అగ్నిమాపక వారోత్సవాలు గురించి వివరించారు.



కంచికచర్లలో కరపత్రాలు విడుల చేస్తున్న పోలీసులు



జగ్గయ్యపేటలో వారోత్సవాలు ప్రారంభిస్తున్న ఎంఎల్ఏ



విస్సన్నపేటలో వారోత్సవాలు ప్రారంభిస్తున్న పోలీసులు

ఉచిత మెగా వైద్య శిబిరం

ప్రజాశక్తి - వన్ టౌన్ : భారత రాజ్యాంగ నిర్మాత డా. బీఆర్ అంబేద్కర్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక వించిపేటలో గల శ్రీవిద్యాంజలి హైస్కూల్ లో సోమవారం ఉచిత మెగా మెడికల్ క్యాంపు నిర్వహించినట్లు స్కూల్ డైరెక్టర్ పుప్పాల శ్రీనివాసరావు తెలిపారు. వైష్ణవి విద్యాసంస్థల అధ్యక్షులు కె. నాని వైదశిబిరాన్ని ప్రారంభించారు. ప్రజావైద్యాశాల డాక్టర్ శ్రవణ్ కుమార్, డా.తోట సాయి దీపిక, మీనాక్షి కిడ్స్ న్యూరో డెంట్ క్లినిక్ వ్యవస్థాపకులు కె. సాయిదీపక్ పిల్లల (వైద్య నిపుణులు), ఎస్. శ్రీగిరి (దంత వైద్య నిపుణులు) ఈవైద్య సేవలో పాల్గొన్నారు. ప్రముఖ బెడియాట్రిక్ డాక్టర్. ఎం ఆర్ ఎస్ హరిహారన్ గారు పాల్గొన్నారు.దాదాపు 250మంది పైగా విద్యార్థుల తల్లిదండ్రులు మరియు విద్యార్థులు వైద్య సేవలు వినియోగించుకున్నట్లు పుప్పాల శ్రీనివాసరావు తెలియజేసారు. అవసరమైన పేషెంట్స్ కి ఉచితం గా మందులు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు బేగ్ మాట్లాడారు. ఉచిత వైద్య సేవలు అందించిన వైద్యులను శాలువాలతో కె.నాని సత్కరించారు. ఈ కార్యక్రమంలో కె. జ్యోత్స్నా, సుధీర్ కుమార్,నాగమణి, నరసింహ రావు, షాలిని,జబీనా, ఖమర్ జహాన్, ఉషారాణి, సువర్ణ, ముంతాజ్, రేష్మా, ఫర్వానా, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌హెచ్‌ఆర్ అధ్యాపకునికి జాతీయ అవార్డు

ప్రజాశక్తి - మైలవరం : స్థానిక డాక్టర్ లక్కిరెడ్డి అనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పనిచేస్తున్న తెలుగు అధ్యాపకునికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జాతీయ ప్రతిభా పురస్కారం లభించినట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ ఇల్లా రవి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. బోధనా వృత్తిలో విశేష ప్రతిభ కనబరిచిన వారికి సౌత్రన్ ప్రైవేట్ లెక్చరర్స్, ఆర్గనైజేషన్ వారు ప్రతి సంవత్సరం అంబేద్కర్ జయంతి సందర్భంగా ఈ అవార్డును ఇవ్వనున్నట్లు తెలిపారు. అంబేద్కర్‌పై ప్రత్యేక పుస్తక రచనతో పాటు విద్యార్థులకు నూతన సర్టిఫికెట్ కోర్సులను పరిచయం చేసినందుకు ఈ అవార్డును అందజేసినట్లు తెలిపారు. గుంటూరులో డాక్టర్ మెండ దేవానంద కుమార్‌ని మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్, కెఎస్.లక్ష్మణరావు ప్రత్యేకంగా అభినందించి అవార్డును ప్రదానం చేశారన్నారు. ఈ సందర్భంగా తెలుగు అధ్యాపకులను పలువురు అభినందించారు.



నాగిరెడ్డి మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న బాబూరావు, తదితరులు

సిపిఎం సభ్యులు నాగిరెడ్డి మృతి



విజయవాడ : సిపిఎం సింగ్ నగర్ 58వ డివిజన్ సిపిఎం సభ్యుడు ఎస్.నాగిరెడ్డి (77) సింగ్‌నగర్‌లోని తన నివాసంలో సోమవారం మృతి చెందారు. స్వగృహమునందు మతి చెందారు. ఆయనకు ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె. ఆయన కోడలు ఎస్.విజయలక్ష్మి 58వ డివిజన్ మహిళా శాఖ కార్యదర్శిగా పనిచేస్తున్నారు. నాగిరెడ్డి మృతదేహాన్ని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు, సిపిఎం సెంట్రల్ సిటీ కార్యదర్శి బి.రమణారావు, పార్టీ నగర నాయకులు కె.దుర్గారావు, ఎస్కె.నిజాముద్దీన్, సిహెచ్.శ్రీనివాస్ తదితరులు నివాళులర్పించారు. బాబురావు మాట్లాడుతూ నాగిరెడ్డి కుటుంబం అంతా సుమారు 50 సంవత్సరాలుగా పార్టీకి తమ సేవలు అందించారరన్నారు. కుటుంబమంతటినీ పార్టీలో నడిపేందుకు ఆయన భార్య కొండమ్మ తోడుగా ఉన్నారని గుర్తు చేసుకున్నారు. ప్రజా సమస్యలపై పోరాటాల్లో పాల్గొన్నారన్నారు. అగ్ని ప్రమాదాలు జరిగిన సందర్భంలో బాధితులను ఆదుకునేందుకు తమవంతు కృషి చేశారని అన్నారు. కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

నందిగామలో అక్రమ లే అవుట్లు

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ మున్సిపాలిటీ పరిధిలో మున్సిపల్ అనుమతులు లేకుండా అక్రమ లేఅవుట్లు వేస్తున్నా నందిగామ మున్సిపాలిటీ అధికారులు చోద్యం చూస్తున్నారు. వివరాల్లోకి వెళ్తే నందిగామ నుండి రామన్నపేట వెళ్లే రోడ్డులో బుధవారం కొంతమంది వ్యక్తులు అక్రమ లేఅవుట్ వేస్తుంటే నందిగామ మున్సిపాలిటీ అధికారులు చోద్యం చూస్తున్నారు. నందిగామలో కోట్ల రూపాయలు అక్రమంగా రియల్ ఎస్టేట్ వ్యాపారం జరుగుతున్న అధికారులు మామూళ్లు తీసుకుని పట్టించుకోవడం లేదని ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. నందిగామ మున్సిపాలిటీ పరిధిలో అధికారం మారినా మున్సిపాలిటీ అధికారుల పనితీరు మారటం లేదు. నిత్యం మున్సిపాలిటీ అధికారులు సంచరించే ఏరియాలో అక్రమ లేఅవుట్ వేస్తుంటే నందిగామ మున్సిపాలిటీ అధికారులు నిద్రపోతున్నారు.

నాలుగు నెలలుగా కందిపప్పు లేదు

ప్రజాశక్తి - వత్సవాయి : మండలంలో 25 గ్రామపంచాయతీలు రెండు శవారి గ్రామాలు ఉన్నాయి. ఈ మండల జనాభా 80 వేలకు పైగా జనాభా కలిగి ఉన్నారు. మేజర్ పంచాయతీలు వత్సవాయి, భీమవరం, పోలంపల్లి, ఖమ్మంపాడు, మంగోల్లు గ్రామాలు ఉన్నాయి, మండలంలో 41 మంది రేషన్ డీలర్లు ఉన్నారు. మండలంలో 26 వేల 650 కార్డులు ఉన్నాయి. కానీ ఎన్ని ప్రభుత్వాలు మారినా ప్రజా పంపిణీ వ్యవస్థ ఇంకా గాడిలో పడలేదు. పేదలకు ప్రతినెలా ఇవ్వాల్సిన కందిపప్పు, పామాయిల్ సరిగా ఇవ్వటం లేదు. పామాయిల్, కందిపప్పు రేషన్ షాపులో ఇవ్వటం డీలర్లు మరిచిపోయారు. నెలల తరబడి ప్రజా పంపిణీ వ్యవస్థ ఆపడం వల్ల ప్రభుత్వానికి లక్షల్లో ఆదాయం మిగులుతుందని అంచనా. కందిపప్పు ఒక నెల ఇస్తే రెండు మూడు నెలలు పంపిణీ చేయని పరిస్థితి కొనసాగుతుంది. ఎండియు వాహనం దగ్గరకు సరుకులు కోసం వెళ్లిన పేదోళ్లకు ఎప్పుడు చూసినా కందిపప్పు రాలేదని సమాధానమే వినిపిస్తుంది. జగ్గయ్యపేట నియోజకవర్గంలో వందమందికి పైగా డీలర్లు ఉన్నారు.70 వేలకు పైగా రేషన్ కార్డ్ దారులు ఉన్నారు. ఈ సంవత్సరం జనవరి నుంచి ఏప్రిల్ వరకు కందిపప్పు ఇవ్వలేదు ప్రతి నెల కార్డుదారులు అందరికీ కిలో కందిపప్పు ఇవ్వాలంటే వత్సవాయి మండలానికి రెండు టన్నుల 650 కేజీలు ఇవ్వాలి. కానీ ఇవ్వటం లేదు. ఇస్తే కందిపప్పు పంపిణీ చేస్తామని పౌరసరఫరాల శాఖ అధికారులు చెబుతున్నారు. కానీ గత ప్రభుత్వం కందిపప్పు బకాయి సప్లై దారుడు కి 250 కోట్లు బకాయి ఉన్నట్లు తెలుస్తుంది. ఆ బకాయి చెల్లిస్తే కందిపప్పు సరఫరా చేస్తామని తెలిపినట్లు సమాచారం. రేషన్ కార్డుదారులకు కిలో కందిపప్పును 67 రూపాయలకు ఆ ఊరి సరఫరాల శాఖ ఇస్తుంది సరుకు రాలేదని జనవరి నుంచి ఇవ్వటం లేదు బహిరంగ మార్కెట్లో కిలో కందిపప్పు 130 రూపాయల నుంచి 150 రూపాయల వరకు ధర పలుకుతుంది. పామాయిల్ 130 రూపాయలకు అమ్ముతున్నారు అదే విధి హెూటల్ లో అయితే బజారులో పది నుంచి 15 రూపాయలు వరకు అమ్మేవారు. బయట మార్కెట్లో అదనంగా దాదాపు 120 రూపాయల నుంచి 150 రూపాయల వరకు ధర పలకటంతో కందిపప్పు వాడకం తగ్గించారు. ప్రత్యామ్నాయంగా నల్ల పెసలు, పచ్చ పెసలు వాడుకుందామంటే అవి కూడా కిలో మొబైల్ కందిపప్పు పంపిణీలో గత ప్రభుత్వం నుంచి ఈ ప్రభుత్వం వరకు నిర్లక్ష్యం కొనసాగుతూనే ఉంది కొనికునే స్తోమత లేని పేదలకు ప్రతినెలా కందిపప్పు రాయితీపై పంపిణీ చేయాలన్న ఆలోచన ప్రభుత్వానికి లోపించింది. ఆలస్యమైన కొద్ది రాయితీ సొమ్ము ప్రభుత్వానికి ఆధాకావడంతో కందిపప్పు పంపిణీ పై ఆసక్తి చూపటం లేదు. ఇప్పటికైనా వెంటనే ప్రభుత్వం స్పందించి కందిపప్పు పామాయిల్ సరఫరా చేస్తే పేదలకు మేలుగా ఉంటుందని మండల ప్రజలు కోరుతున్నారు.



పాఠశాలకు కుర్చీలు, ప్రింటర్ బహూకరణ

ప్రజాశక్తి-గంపలగూడెం: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1974-75 విద్యా సంవత్సరానికి చెందిన పదో తరగతి పూర్వ విద్యార్థుల తరపున ప్రింటర్, (50వేల విలువ గల) కుర్చీలు వితరణగా అందజేశారు. ఇటీవల ఆ పాఠశాల ఆవరణలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం జరిగిన సందర్భంగా, పాఠశాల యాజమాన్యం సదరు వస్తువులను కోరినట్లు సమాచారం. ఈ విషయమై స్పందించిన అందులో నేరెళ్ల మురళి, కుమ్మరి కుంట్ల హనుమంతరావు ఆ పాఠశాల తాత్కాలిక ప్రధానోపాధ్యాయుడు ఎం.ఏడుకొండలు, పి ఈ టి రాంబాబుకు అందజేశారు.

కొనసాగుతున్న వార్షిక బ్రహ్మోత్సవాలు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : మండలంలోని తిరుమలగిరి గ్రామంలో గల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాలు నాలుగో రోజు సోమవారం సప్తముని పూజా సదస్సు కార్యక్రమం నిర్వహించారు. ఆదివారం రాత్రి శ్రీ స్వామివారి రథోత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య, జగ్గయ్యపేట మండల రెవెన్యూ అధికారి మనోహర్, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పి.వెంకటేశ్వర్లు, పోలీస్ సిబ్బంది, యాత్రికులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ సహాయ కమిషనర్, కార్యనిర్వహణాధికారి ఎంకెటిపి.వరప్రసాద్, ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ భరద్వాజ్ యాత్రికులు పాల్గొన్నారు.



యువకవి హనుమంతరావుకు సాహిత్య బిరుదు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : మండలంలోని గండ్రాయి గ్రామానికి చెందిన యువకవి లింగనబోయిన హనుమంతరావుకు రామదాసు సాహితీ కళాసేవ సంస్థ వారి ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా తన నిరంతర సాహితీ సేవను గుర్తించి ఆ సంస్థ ప్రతినిధి దూత రామ కోటేశ్వరరావు హైదరాబాద్‌లోని చిక్కడపల్లిలోని త్యాగరాయ గాన సభలోని కళా సంగీత నాట్య వేదికపై శాలువాతో సన్మానించి, జ్ఞాపికను అందించి సాహిత్య గౌరవ భూషణ బిరుదును ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ సిటీ అడిషనల్ డీసీపి తేజావత్ రామదాసు, కవి విశ్లేషకులు రామకృష్ణ చంద్రమౌళి, విశ్రాంత డైరెక్టర్ ఆఫ్ మైన్స్, మహర్షి వాల్మీకి సాంస్కృతిక సేవా సంస్థ అధ్యక్షులు వి.డి. రాజ గోపాల్, కుసుమ ధర్మన్న కళాపీఠం అధ్యక్షులు రాధాకుసుమ రామదాసు సాహితీ కళా సేవాసంస్థ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

అగ్నిమాపక వారోత్సవాల ప్రారంభం



అవనిగడ్డలో...


గుడివాడలో...

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డలో అగ్నిమాపక కేంద్రం వద్ద అగ్నిమాపక వారోత్సవాలను ఆర్టీసీ డిపో మేనేజర్ కే హనుమంతరావు ప్రారంభించారు. సోమవారం అవనిగడ్డ ఫైర్ స్టేషన్ వద్ద నిర్వహించిన కార్యక్రమంలో ఫైర్ అధికారి పి ఎస్ వి వి ప్రసాద్, ఆర్టీసీ డిపో మేనేజర్ హనుమంతరావు ముఖ్య అతిథిగా విచ్చేసి వారోత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ పరికరాలకు నిప్పు అంటుకుంటే నీటితో ఆర్పకూడదని, దీనివలన కరెంట్ షాక్ తగిలి ప్రాణాపాయం కలగవచ్చునని సూచిస్తూ వెంటనే విద్యుత్తు మీటర్ను ఆఫ్ చేయాలన్నారు. ప్రమాదవశాత్తు బట్టలకు నిప్పు అంటుకుంటే భయంతో పరిగెత్తకుండా నేలపై దొరలడం కానీ దుప్పటి కోటు పెద్ద టవర్ ను చుట్టుకోవడం గానీ చేయాలన్నారు. గ్యాస్ లీక్ అవుతున్నట్లు అనుమానం వస్తే వెంటనే రెగ్యులేటర్ ఆఫ్ చేయాలన్నారు. ఈ సందర్భంగా డిఎం చేతుల మీదుగా అగ్నిమాపక వారోత్సవాల కరపత్రాలను ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో ఫైర్ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు

ప్రజాశక్తి - గుడివాడ : అగ్ని ప్రమాదాల తీవ్రత తగ్గించడానికి అగ్ని భద్రతా పరికరాల నిర్వహణ కీలకమని ఆర్డివో బాలసుబ్రహ్మణ్యం అన్నారు. సోమవారం స్థానిక గుడివాడ రైల్వే స్టేషన్ రోడ్డులోని అగ్నిమాపక సేవల శాఖ కార్యాలయంలో రాష్ట్ర విపత్తు స్పందన, అగ్నిమాపక సేవల శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 14 నుండి 20వ తేది వరకు జరిగే అగ్నిమాపక వారోత్సవాలను ఆర్డివో బాలసుబ్రహ్మణ్యం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ ఆంజనేయులుతో కలసి ఆర్డివో బాలసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ విపత్కర పరిస్థితులలో తన ప్రాణాలను కూడా లెక్కచేయకుండా ప్రజలకు సేవలు అందిస్తున్న అగ్నిమాపక సిబ్బంది సేవలు అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ

ప్రజాశక్తి-గన్నవరం : మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ గన్నవరం శాఖ సోమవారం ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించింది. గాంధీ బొమ్మ సెంటర్, సినిమా హాల్ సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన శిబిరాల్లో 400 మజ్జిగ వితరణ చేశారు. దాతలు కర్రా వరప్రసాద్, తోట రమేష్, దొడ్డ కుమార్ మరియు తంగెళ్ళమూడి రవి ప్రకాష్ తో పాటు మానవతా కార్యదర్శి కర్ర వరప్రసాద్ సంయుక్త కార్యదర్శి వీసం ప్రసాదరావు పాల్గొన్నారు. వేసవి ఎండలను దష్టిలో పెట్టుకుని ప్రయాణికులకు మజ్జిగ ఇచ్చినట్లు మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు బాలకష్ణమూర్తి తెలిపారు.


జ్ఞాపికలు అందిస్తున్న మంత్రి కొల్లు, ఎంపి, కలెక్టర్

జ్ఞాపికలు అందజేత

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా) : సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మచిలీపట్నంలోని జిల్లా పరిషత్ సమావేశ హాలులో ఇటీవల వెలువడిన ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో అత్యుత్తమ మార్కులు సాధించిన 17 మంది ఎస్సీ సంక్షేమ బాలికల వసతి గృహాల్లో ఉన్న విద్యార్థులకు విద్యార్థినులకు మంత్రి కొల్లు రవీంద్ర, ఆర్టీసీ చైర్మన్ కొనకల్ల నారాయణరావు, జిల్లా కలెక్టర్ డికె బాలాజీ అభినందన జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ ఉపసంచాలకులు, ఎస్సీ సంక్షేమ సాధికారత అధికారి షాహిద్ బాబు, ఎస్ సి,కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ అధికారి జె.బాబురావు,ఆర్ ఐ ఓ సాల్మన్ రాజు, జిజిహెచ్ పర్యవేక్షకులు డాక్టర్ ఆశాలత పాల్గొన్నారు.

రగ్బీ క్రీడాభివృద్ధికి కృషి

ప్రజాశక్తి-గన్నవరం : ఉమ్మడి కష్ణా జిల్లాలో రగ్బీ క్రీడ అభివృద్ధికి కృషి చేస్తానని ఉమ్మడి కృష్ణా జిల్లా రగ్బీ అసోసియేషన్ అధ్యక్షుడు బొప్పన హరికృష్ణ హామీ ఇచ్చారు. విజయవాడ రూరల్ మండలం ప్రసాదంపాడు వివేకానంద హైస్కూల్ లో జిల్లా రగ్బీ అసోసియేషన్ సర్వ సభ్య సమావేశం సోమవారం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఉమ్మడి కృష్ణా జిల్లా రగ్బీ అసోసియేషన్ చైర్మన్ గా మడు పల్లి బాలకష్ణ మూర్తి, అధ్యక్షుడుగా బొప్పన హరి కృష్ణ, ఉపాధ్యక్షులుగా జొన్నలగడ్డ సుధాకర్, సి హెచ్ బాలకృష్ణ,ప్రధాన కార్యదర్శిగా నాగళ్ల చంద్ర కళ,సంయుక్త కార్యదర్శి లుగా పి నరసింహ నాయుడు, ఎస్.మధు, కె.రాహుల్, కోశాధికారిగా టి తులసీరావు, కార్యవర్గ సభ్యులుగా వి.వేణు,వి.గీతశ్రీ కార్యనిర్వహణ కార్యదర్శి గా గంపా రాంబాబులు ఎన్నికైనట్టు రాష్ట్ర రగ్బీ అసోసియేషన్ పరిశీలకులు దత్తారావు తెలిపారు. అనంతరం రగ్బీ క్రీడాకారులకు దుస్తులు పంపిణీ చేశారు అనంతరం నూతన కార్యవర్గాన్ని ఘనం గా సత్కరించారు. ఈ కార్యక్రమం లో జిల్లా ఒలింపిక్ సంఘం కార్యదర్శి కె.సుగుణరావు,కోశాధికారి జే.సింహాచలం పాల్గొన్నారు.



కెవిలో 10,12 తరగతుల్లో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ : మచిలీపట్నం పి ఎం శ్రీ కేంద్రీయ విద్యాలయాలో 10, 12 తరగతులలో ఖాళీ ఉన్న కేటగిరీ 1, కేటగిరీ 2 సీట్ల అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు విద్యాలయ ప్రిన్సిపల్ శ్రీ మహమ్మద్ ఆసిఫ్ హుస్సేన్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం సి బి ఎస్ ఈ సిలబస్‌లో చదువుతున్న విద్యార్థులు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులన్నారు. ప్రవేశ మార్గదర్శకాల గురించి మరిన్ని వివరాలు విద్యాలయ వెబ్‌సైట్ https://machilipatnam .kvs.ac.inలో అందుబాటులో ఉన్నాయన్నారు. అభ్యర్థులు పని దినాలలో విద్యాలయంలో సంప్రదించాలాన్నారు.


మాట్లాడుతున్న కలెక్టర్ డికె బాలాజీ

విశ్రాంత పోలీసు అధికారుల సంక్షేమ భవనం ప్రారంభం

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్ : అనేక ఒత్తిళ్లు నిరంతర విధి నిర్వహణ కుటుంబాలను సైతం త్యాగం చేసే పోలీసు ఉద్యోగులు పదవి విరమణ తర్వాత వారి సమస్యల పరిష్కారానికి కార్యాలయం ఏర్పాటు అవడం సంతోషకరమని మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాల సౌరి పేర్కొన్నారు. సోమవారం సుకర్లాబాద్ పోలీస్ కళ్యాణ మండపం వెనక జిల్లా రిటైర్డ్ పోలీస్ అధికారుల సంక్షేమ సంఘం నూతన భవన ప్రారంభ కార్యక్రమంలో ఆయన పాల్గొని పోలీసులు సేవలను కొనియాడారు. రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర, ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు , జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, జిల్లా పోలీసు అధికారి ఆర్ గంగాధరరావు పాల్గొన్నారు


భవనం ప్రారంభిస్తున్న మంత్రి కొల్లు, ఎంపి, కలెక్టర్

దుస్తులు పంపిణీ

ప్రజాశక్తి మొవ్వ : పామర్రు మండలం చాట్లవానిపురం గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా పామర్రు సిపి ఎం ఆధ్వర్యంలో దాసి ఈశ్వరరావు డాక్టర్ శ్రావణలక్ష్మి దంపతులు (యూ ఎస్ఏ) వారి సౌజన్యంతో గ్రామస్తులకు దుస్తులు పంపిణీ చేశారు. ప్రజా నాట్యమండలి రాష్ట్ర నాయకులు పెనుమాక కవి, సిపిఎం పామర్రు మండల కమిటీ సభ్యులు ముళ్ళపూడి విల్సన్ తొలుత అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి సభా అధ్యక్షత ప్రారంభించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బరిగెల భీమేశ్వరరావు, ఓ గంగాధరరావు, శీలం నారాయణరావు, సిపిఎం చాట్లవానిపురం శాఖ కార్యదర్శి చాట్ల రాంబాబు, వేము పెదబాబు, సిఐటియు జిల్లా నాయకులు కాకి రాజశేఖర్ పాల్గొన్నారు.



లక్ష్యాలతో ఉన్నత శిఖరాలు అధిరోహించాలి : కలెక్టర్

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : విద్యార్థి జీవితంలో తాత్కాలిక ప్రలోభాలకు లోనుకాకుండా దీర్ఘకాలిక లక్ష్యాలతో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ విద్యార్థులకు ఉద్బోధించారు. సోమవారం లేడీ ఆంప్తిల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల సమీపంలో ఉన్న సాంఘిక సంక్షేమ వసతి గహంలో జిల్లా కలెక్టర్ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం విద్యార్థినులతో కలెక్టర్ మాట్లాడుతూ చిన్న చిన్న ప్రలోభాలకు లోను కారాదని, దానివల్ల జీవితంలో చాలా నష్టపోవలసి వస్తుందని హితవు పలికారు. తాత్కాలికం కంటే ఉన్నత లక్ష్యాలతో దీర్ఘకాలిక సంతోషాలపై దష్టి పెట్టాలన్నారు. సెల్‌ఫోన్ వినియోగం కూడా తగ్గించాలని మంచి పనికి కొంత సమయం కేటాయించిన విలువైన సమయాన్ని, ఆరోగ్యాన్ని వధా చేసుకోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ ఉపసంచాలకులు షాహిద్ బాబు, ఏపీ ఈ డబ్ల్యూ ఐడి సి ఈఈ ఎన్ రాయన్న పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరం

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని మచిలీ పట్నంలోని 36వ డివిజన్ రాజుపేటలో సోమవారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిభిరం లో ప్రముఖ నేత్ర వైద్య నిపుణులు ప్రభుత్వ ఆసుపత్రి ఉప పర్యవేక్షణ అధికారి డాక్టర్ జి భానుమూర్తి పాల్గొని వంద మందికి కంటి పరీక్షలు చేసి ఏడుగురికి ఆపరేషన్లు అవసరమని నిర్ధారించి ప్రభుత్వ సర్వజన వైద్యశాలకు ప్రిఫర్ చేశారు.కొడాలి అంజయ్య ఆద్వర్యంలో నిర్వాహిం చిన ఈ శిభిరం లో బొందిలి నాగమ్మ , గుమ్మడి విద్యాసాగర్ మరియు మోడరన్ ఐ ట్రస్ట్ నిర్వాహకులు నియాజు ద్దీన్ రాజుపేట యువత పాల్గొని వచ్చిన పేషెంట్లకు సహకారాన్ని అందించారు.


ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్న దృశ్యం

గాలులకు విరిగిన విద్యుత్ స్తంభాలు

ప్రజాశక్తి-బంటుమిల్లి : బంటుమిల్లి మండలంలో ఆదివారం రాత్రి కురిసిన గాలివానకి కరెంట్ పోల్స్ స్తంభాలు మధ్యకు విరిగి పోవడంతో ప్రజలు భయాందోళనకు గుర య్యారు. కరెంట్ ఫోల్స్ విరిగిపోవడం వల్ల సుమారుగా ఐదు లక్షలు రూపాయలు మేరకు నష్టం వాటిల్లినట్టు కరెంటు ఏఈ రవికుమార్ తెలిపారు. మండలంలోని పెద్ద తుమ్మిడి, కామా క్షిపురం, అత్తమూరు, ఆమదాలపల్లి, నాగన్న చెరువులలో భారీగా నష్టం జరిగిందని తెలిపారు.


విరిగిన స్తంభం

పారిశుద్ధ్య పనులు వేగవంతం చేయాలి

ప్రజాశక్తి-పమిడిముక్కల : మండలంలో పారిశుధ్య పనులు వేగవంతం చేయాలని మండల అభివద్ధి అధికారి డి వెంకటేశ్వ రావు అన్నారు. సోమవారం మండలంలోని మంటాడలో జరిగిన గ్రామసభలో ఆయన మాట్లాడుతూ మంటాడలో తడి చెత్త పొడి చెత్తను వేర్వేరుగా అందిస్తే దానిని చెత్త సంపద కేంద్రానికి తరలిస్తామన్నారు. అలాగే మండలంలోని గ్రామాల్లో తాగునీటి సమస్యలు రాకుండా చూడాలన్నారు. మంటాడ గ్రామ సర్పంచ్ నందమూరి వీరమ్మ, పావని,గ్రామ సర్పంచ్ ముల్లపూడి సునీత, కార్యదర్శి తాళ్లూరు వెంకటరమణ, రమేష్ పాల్గొన్నారు.



తొలగించని పొలిటికల్ బ్యానర్లు

ప్రజాశక్తి - నందిగామ : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా సోమవారం పలు పార్టీలు, ప్రజా సంఘాలు, ప్రజలు నివాళులు అర్పించడానికి నందిగామ గాంధీ సెంటర్లో విగ్రహాల వద్దకు చేరుకున్నారు. అవి చూడటానికి కనీసం దండ వేసి ఫొటోలు దిగడానికి కూడా పొలిటికల్ బ్యానర్లు అడ్డంగా దర్శనమిచ్చాయి. ఎక్కడయినా బ్యానర్లు పెడితే కార్యక్రమం అవగానే తొలగించాల్సిన బాధ్యత మున్సిపల్ అధికారులకు ఉంది. లేదా బ్యానర్లు పెట్టిన వారికి బాధ్యత ఉంటుంది. నెలలు తరబడి అక్కడే ఫ్లెక్సీలు దర్శనమిస్తున్నాయి. లేదా బ్యానర్ల రహిత నగరంగా చేస్తే బాగుంటుందని ప్రజలు సూచన చేస్తున్నారు.

ఉపాధి కార్మికురాలికి పరామర్శ

ప్రజాశక్తి ఎ.కొండూరు : చీమలపాడు గ్రామానికి చెందిన ఉపాధి కార్మికురాలు పోతినబోయిన విజయలక్ష్మి ఆదివారం కూలిపనికి వెళ్లి పని ప్రదేశంలో పనిచేస్తుండగా ప్రమాదవశాత్తు జారి కిందపడి కాలు విరిగింది. ఆమె ప్రస్తుతం తిరువూరు వైష్ణవి ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విజయలక్ష్మిని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పానెం ఆనందరావు పరామర్శించారు. ప్రభుత్వం ఆమెకు మెరుగైన వైద్య సేవలు అందించి, ఖర్చులు భరించాలని ఆరోగ్యం కుదుటపడే కూలి వేతనం ఇవ్వాలని ప్రభుత్వానికి ఆనందరావు డిమాండ్ చేశారు.





సాధారణ కాన్పులో కవల పిల్లలు జననం

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ ఏరియా ప్రభుత్వ హాస్పటల్‌లో ఆపరేషన్ లేకుండా కవల పిల్లలు జన్మించిన సంఘటన సోమవారం జరిగింది. కడుపులో కవల పిల్లలతో హస్పిటల్‌కు వచ్చిన గర్భిణీకి నందిగామ ఏరియా హాస్పిటల్ డాక్టర్ జె సీతారావమ్మ సాధారణ కాన్పు చేశారు. ఆదివారం కాన్పు నొప్పులతో హాస్పిటల్‌కు వచ్చిన బండారుపల్లి కమల కడుపులో కవల పిల్లలు ఉండటం గమనించిన డాక్టర్ ఆపరరేషన్ లేకుండా సాధారణ కాన్పు ద్వారానే ఇద్దరు పిల్లలకు కాన్పు చేశారు. వారికి పాప, బాబు జన్మించారు. పిల్లల డాక్టర్ రమేష్ బాబు ఇద్దరు పిల్లల్ని చెకప్ చేసి ఆరోగ్యంగా ఉన్నారని తెలిపారు. ఆపరేషన్ లేకుండా తల్లి పిల్లలను సాధారణ కాన్పు చేయటం పట్ల గర్భిణీ, బంధువులు, భర్త సంతోషం వ్యక్తం చేశారు.

వాటర్ ప్లాంట్ ప్రారంభం

ప్రజాశక్తి జగ్గయ్యపేట: మండలంలోని చిల్లకల్లు గ్రామానికి చెందిన. ఆవుల వెంకటేష్ నూతన వాటర్ ప్లాంట్ ను ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు స్వచ్ఛమైన నీటిని తీసుకోవాలని, కొన్ని వ్యాధులకు నీరే కారణమని అటువంటి మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయడం అభినందనలు ఈ కార్యక్రమంలో వాటర్ ప్లాంట్ యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడు సస్పెన్షన్

ప్రజాశక్తి - తిరువూరు :

మండల విద్యాశాఖ రెండవ అధికారి చదల రామకృష్ణపై దాడిచేసి దురుసుగా ప్రవర్తించిన ఉపాధ్యాయుని జిల్లా విద్యాశాఖ అధికారి సస్పెండ్ చేసినట్లు మండల విద్యాశాఖ మొదటి అధికారి శ్యాంసుందర్ తెలిపారు. తిరువూరు చింతలకాలనీ యూపి పాఠశాల ప్రధానోపాధ్యా యులుగా పనిచేస్తున్న లక్ష్మణరాజు పాఠశాల అప్ గ్రేడ్ విషయంలో మండల విద్యాశాఖ కార్యాలయానికి వెళ్లి విధులు నిర్వహిస్తున్న ఎంఇఒ 2 రామకృష్ణపై దాడికి పాల్పడి అనుచిత వ్యాఖ్యలు చేసినట్లు ఇచ్చిన ఫిర్యాదుపై డిఇఒ సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారని శ్యామ్ సుందర్ తెలిపారు. డిఇఒకు ఇచ్చిన ఫిర్యాదును తిరువూరు పోలీస్‌స్టేషన్‌లో కూడా చదల రామకృష్ణ ఇచ్చారు. అయితే దీనిపై కేసు నమోదు చేయలేదని పోలీసులు తెలిపారు.

మజ్జిగ పంపిణీ

ప్రజాశక్తి - నందిగామ :

ఆర్యవైశ్య సంఘం - నందిగామ పారేపల్లి సాయిబాబు ఆధ్వర్యంలో గోపాల్ ఫంక్షన్ హాల్ అధినేత చవట శ్రీనివాసరావు కుమారులు రేవంత్ - గోపాల్ వితరణతో నందిగామ గాంధీ సెంటర్లో ప్రజలకు, పాదాచారులకు,మహిళలకు సోమవారం ఉచిత చల్లని మజ్జిగ పంపిణీ చేశారు. అతిథిగా ఎస్ఐ బి.వెంకటేశ్వరావు పాల్గొని పంపిణీ ప్రారంభించారు.

ఐసిడిఎస్ ఆధ్వర్యంలో సీమంతాలు

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : మైలవరం ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని 24 అంగన్వాడీ కేంద్రాలలో పోషణ పక్షోత్సవాల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బొమ్మల కాలనీ అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించిన పోషణ పక్వాడా కార్యక్రమానికి పిడి ఆఫీస్ ఇఒ సాయి గీతా, ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఒ కె.పుష్పలత, సెక్టార్ సూపర్వైజర్ జి.రమాదేవి పాల్గొన్నారు.

గ్రామసభ

ప్రజాశక్తి విస్సన్నపేట:: విస్సన్నపేట స్థానిక గ్రామపంచయతీ కార్యాలయం నందు సర్పంచ్ సాదుపాటి నాగమల్లేశ్వరి అధ్యక్షతన సోమవారం గ్రామసభ నిర్వహించడం జరిగింది. ముందుగా నాలుగు రోడ్ల కూడలి వద్ద డివైడర్ లో మొక్కలు నాటి తదుపరి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించి గ్రామ సభల ఎంపీడీవో చిన్నరాట్నాలు ఇంచార్జ్ ఇఒపిఆర్డి గోపాలకష్ణ పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ గ్రామ సభ ముఖ్య ఉద్దేశాన్ని తెలియజేశారు ప్రజలు వారికి ఉన్న సమస్యలు తెలియజేయడానికి మరియు ప్రభుత్వం ఇచ్చే రకాల పనులు మరియు పథకాల గురించి తెలుసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్లు మురుగుల ప్రసాద్ లకు పవన్ కుమార్ తోపాటు పలువురు వార్డ్ నెంబర్లు పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వాడవాడలా అంబేద్కర్ జయంతి



58వ డివిజన్‌లో నివాళులర్పిస్తున్న కెవిపిఎస్ నాయకులు

విజయవాడ : అంబేద్కర్ 134వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని రాష్ట్ర ఆరోగ్య వైద్య విద్య ,జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి సత్య కుమార్ యాదవ్, జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశతో కలిసి సోమవారం తుమ్మలపల్లి కళాక్షేత్రం వద్ద గల డా. బి.ఆర్. అంబేద్కర్ కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో డా. బి.ఆర్. అంబేద్కర్ పౌండేషన్ అభ్యక్షులు డా. జగదీష్ కుమార్, ప్రధాన కార్యదర్శి సుబ్రహ్మణ్యం, దళిత నాయుకులు సాంఘిక సంక్షేమ శాఖ అధికారులు పాల్గొన్నారు. జిల్లా కలెక్టరేట్ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో సోమవారం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ డా. బీఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. దేవినేని గాంధీ పురం 61వ డివిజన్ దేవినేని గాంధీపురంలో కెవిపిఎస్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్134 వ జయంతి వేడుకలు సోమవారం జరిగాయి. ముందుగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి కెవిపిఎస్ రాష్ట్ర కార్యదర్శి ఆండ్ర మాల్యాద్రి, ఇతర నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి కెవిపిఎస్ నాయకులు చింతల శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. కార్యక్రమానుద్దేశించి ఆండ్ర మాలాద్రి,సామాజిక కార్యకర్త డాక్టర్ కృష్ణ మాట్లాడారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో సమాజంలో నేటికీ వెనుకబడి ఉన్న ఎస్సీ ఎస్టి, మైనార్టీ హక్కుల, వారి సంక్షేమం కోసం ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. నగరపాలక సంస్థలో నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, అడిషనల్ కమిషనర్ డాక్టర్ డి చంద్రశేఖర్, ఇతర శాఖల ఉన్నతాధికారులు డాక్టర్ అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. నగరపాలక సంస్థ మినిస్ట్రీయల్ అండ్ ఆల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం డాక్టర్ అడిషనల్ కమిషనర్ (ప్రాజెక్ట్సు) డి చంద్రశేఖర్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు. వాంబే కాలనీ 60డివిజన్ “ఈ”బ్లాక్‌లో సోమవారం జరిగాయి. ఆశ్రమ మినిస్ట్రీస్ క్రీస్తు పరిశుద్ధ మందిరం పాస్టర్ యం.వాసు, సిఐటియు సెంట్రల్ సిటీ అధ్యక్షులు కె. దుర్గారావు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. **వత్సవాయి:** సిఐటియు మండల కార్యదర్శి బి.రాము నివాళులర్పించారు. డివైఎఫ్ఐ నాయకులు పి.వెంకటరావు, పెంటి.వెంకయ్య, వై.మారయ్య పాల్గొన్నారు. **కంచికచర్ల :** చెలిటికల్లు రోడ్ సెంటర్లో గల అంబేద్కర్ విగ్రహానికి ప్రజా సంఘాల ఆధ్వర్యంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కోట కల్యాణ్, షేక్ షఫాతుల్లా పూలమాల వేసి నివాలులర్పించారు. పోలీస్ స్టేషన్ వద్ద అంబేద్కర్ చిత్రపటానికి స్తానిక ఎస్సై బి రాజు సిబ్బందిథో కలిసి పూలమాల వేశారు. పంచాయితీ కార్యాలయం వద్ద సర్పంచ్ వేల్పుల సునీత పూలమాల వేసి నివాలులర్పించారు. **ఇబ్రహీంపట్నం :** కొండపల్లిలో గిరిజన సంక్షేమ శాఖ మంత్రివర్యులు గుమ్మిడి సంధ్యారాణి, మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాదు పాల్గొన్నారు. ముస్లిం మహిళలు ఆగ్రహం వ్యక్తం చేస్తూ కొండపల్లి పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ శాంతి ర్యాలీకి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఐద్వా రాష్ట్ర నాయకురాలు కే శ్రీదేవి మాట్లాడుతూ దేశంలో బిజెపి ప్రభుత్వం వచ్చిన తర్వాత రాజ్యాంగ లౌకిక ప్రజాస్వామ్య పరిరక్షణ కరువైందని ముస్లిం మహిళలు సైతం రోడ్లపై కొచ్చి రాజ్యాంగాన్ని కాపాడాలని వేడుకొనే పరిస్థితికి బిజెపి ప్రభుత్వం తీసుకొచ్చిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కొండపల్లి పట్టణ ఐద్వా అధ్యక్ష కార్యదర్శులు ఎల్ పార్వతి, కె.బేబీ సరోజిని, ఐద్వా ఉపాధ్యక్షురాలు పి.నవీన పాల్గొన్నారు. ఇబ్రహీంపట్నం (దొనబండ)రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి 135 వ వర్ధంతి సందర్భంగా దొనబండ క్వారీ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో సిఐటియు మండల కార్యదర్శి యం మహేష్ నివాళులర్పించారు. కొండపల్లి మునిసిపాలిటీ ఈలప్రోలు రోడ్ ఆంజనేయ స్వామి గుడి సెంటర్‌లో కాంగ్రెస్ పార్టీ నాయకులు కాండ్రకొండ అప్పారావు ఆధ్వర్యంలోఎస్‌టి కాలనీ సెంటర్‌లో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొర్రా కిరణ్ నివాళులర్పించారు. **తిరువూరు :** తిరువూరు సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జెవివి సీనియర్ నాయకులు కడిమి పాపారావు అంబే ద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళుల ర్పించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యు లు ఎం.నాగేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. బోసు బొమ్మ సెంటర్లోని అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే కె.శ్రీనివాసరావు నివాళులర్పించారు. **ఎ.కొండూరు :** చీమలపాడులో పోలీస్ సబ్ ఇన్‌స్పెక్టర్ చల్లా కృష్ణ నివాళు లర్పించారు. షేర్ మహమ్మద్ పేట గ్రామంలో సోమవారం కెవిపిఎస్ ఆధ్వర్యంలో నాయకులు ముల్లంగి సాదు, కోటా కృష్ణ పూలమాలవేసి నివాళులర్పించారు. కోటా కృష్ణ పాల్గొన్నారు. **గంపలగూడెం :** పలు సంఘాలు, పార్టీల నాయకులు నివాళులర్పించారు. ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఎస్సై ఎస్ శ్రీనివాస్ పాల్గొని ప్రసంగించారు. ఎస్ఆర్ఆర్ డిగ్రీ కాలేజీలో ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద మాచవరం వాకర్స్ అసోషియేషన్, కెవిపిఎస్, అంబేద్కర్ ఉద్యోగ సంక్షేమ సంఘం సభ్యులు నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రిటైర్డ్ ఐఎఎస్ కెవిజయ్ కుమార్ హాజరయ్యారు. కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అండ్రమాల్యాద్రి, రాష్ట్ర ఉపాధ్యక్షులు



ఇబ్రహీంపట్నంలో వేడుకల్లో పాల్గొన్న మంత్రి సంధ్యారాణి, ఎంఎల్ఎ వసంత కృష్ణ ప్రసాద్


జి.నటరాజు, ఎస్ఆర్ఆర్ డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్స్ ఎం.రాజారావు, బి.జాన్ రత్నం పాల్గొన్నారు. **వన్‌టౌన్ :** ఖాదర్ సెంటర్లో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఐద్వా నగర కార్యదర్శి జి.ఆదిలక్ష్మి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సిపిఎం పశ్చిమ నగర కార్యదర్శి కార్పొరేటర్ బోయి సత్యబాబు సిఐటియు నగర కార్యదర్శి ఇవి.నారాయణ, నగర నాయకులు కె.సూరిబాబు ఎస్‌కె జానీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు వి.సాంబశివరావు పాల్గొన్నారు. **నందిగామ :** నందిగామ గాంధీ సెంటర్లో అంబేద్కర్ విగ్రహానికి యుటిఎఫ్ నందిగామ డివిజన్ శాఖల ఆధ్వర్యంలో నివాళులర్పించారు. యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి బొద్దుకోలు రమణయ్య, అంబేద్కర్ విగ్రహానికి పూలదండ వేసి నివాళులర్పించారు. ఉపాధ్యాయులు నివాళులర్పించారు. యుటిఎఫ్ జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ మహేశ్వర వెంకటేశ్వరరావు, యుటిఎఫ్ నందిగామ చందర్లపాడు, కంచికచర్ల పెనుగంచిప్రోలు శాఖల బాధ్యులు పాల్గొన్నారు. ముక్కపాటి నగర్‌లో అంబేద్కర్ విగ్రహానికి నందిగామ ఎంఎల్‌ఎ తంగిరాల సౌమ్య నివాళులర్పించారు. నందిగామ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కోర్టు ప్రాంగణంలో, బార్




వన్‌టౌన్‌లో పాల్గొన్న కార్పొరేటర్ సత్యబాబు, ఆదిలక్ష్మి తదితరులు

అసోసియేషన్ అధ్యక్షుడు నంద్రు బాబు విద్యా సాగర్, కార్యదర్శి అద్దంకి మణిబాబు, జూనియర్ న్యాయవాదులు, పోలీసు స్టేషన్‌లో సిఐ వైవిఎల్ నాయుడు, ఎస్‌ఐలు, మున్సిపల్ కార్యాలయం మున్సిపల్ చైర్మన్ మండవ కృష్ణ కుమారి, కమిషనర్ రమణబాబు, కాంగ్రెస్ ఆధ్వర్యంలో నియోజకవర్గ ఇన్‌చార్జ్ మందా వజ్రయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాలిటి సతీష్ నివాళులర్పించారు. **జగ్గయ్యపేట :** డివిఆర్ నగర్ సిపిఎం పార్టీ కార్యాలయం, రైతు బజార్, సాయిబాబా గుడి వద్ద గల బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి సిపిఎం నాయకులు జె.వెంకటరావు, దాసరి నాగేశ్వరరావు, కోట కృష్ణ నాయకులతో కలిసి పూలమాల వేసి నివాళులర్పించారు. **విజయవాడ :** మొగలరాజపురం సిపిఎం ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయం వద్ద దళిత పెద్దలు పరసా రాజభోజి పూలమాల వేసి నివాళులర్పించారు. ప్రముఖ రాజకీయ విశ్లేషకులు చెవుల కృష్ణాంజనేయులు పాల్గొన్నారు. చిత్త రంజన్ గ్రేడ్-2 శాఖ గ్రంథాలయం, సత్య నారాయణ పురంలో గ్రంథాలయ అధికారి పి. సంపత్ కుమార్ అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు. డివైఎఫ్ఐ పౌర సంక్షేమ సంఘం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో సింగ్ నగర్ 58వ డివిజన్‌లో ప్రజాసంఘాల నాయకులు నివాళు లర్పించారు. ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు. సందర్భంగా మజ్జిగ, పండ్లు వెయ్యిమందికి పంపిణీ చేశారు. 29వ డివిజన్ మధురానగర్ సిపిఎం శాఖ ఆధ్వర్యంలో సెంటర్లో నిర్వహించారు. డివైఎఫ్ఐ కార్యదర్శి వై.మురళి అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు. విజయవాడ స్వరాజ్య మైదానంలో డిబిపిఎస్ ఆధ్వర్యంలో ఓపెన్ యూనివర్సిటీ డిప్యూటీ డైరెక్టర్ అజింత కుమార్ అధ్యక్షతన రిటైర్ డిప్యూటీ కలెక్టర్ సిహెచ్.రంగయ్య పాల్గొన్నారు. పాల్గొన్న నాయుకులు కొద్దిమంది 125 అడుగుల విగ్రహం వద్ద నివాళులర్పించారు. అనంతరం ప్రతిజ్ఞ దిబిపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు అన్నవరపు నాగేశ్వరరావు చేయించారు. ఠాగూర్ స్మారక గ్రంథాలయం గవర్నర్ పేటలో గ్రంథాలయ అధికారి కె.రమాదేవి అంబేద్కర్ చిత్ర పటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, గ్రేడ్ 2 గ్రంథ పాలకురాలు జి.ఉమారాణి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పలుచోట్ల అంబేద్కర్‌కు ఘన నివాళి


మచిలీపట్నంలో...


ఉంగుటూరులో...

ప్రజాశక్తి-ఉంగుటూరు : భారత రాజ్యాంగ పరిరక్షణకు సిపిఎం నిరంతరం కృషి చేస్తుందని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు టీవి లక్ష్మణస్వామి అన్నారు. మండల కేంద్రంలో గల అంబేద్కర్ విగ్రహానికి లక్ష్మణస్వామి పార్టీ బృందంతో కలిసి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా లక్ష్మణ స్వామి మాట్లాడుతూ దేశంలో ప్రజాస్వామ్యానికి రక్షణ కరువవుతుందని దళిత, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతిని దృష్టిలో ఉంచుకొని అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని మార్చాలని మతోన్మాద బీజేపీ ప్రయత్నం చేస్తుందని అన్నారు. దీనిని అడ్డుకునే దానికి, పేద వర్గాలకు అండగా సిపిఎం నిరంతరం పోరాటాన్ని కొనసాగిస్తామన్నారు. పార్టీ మండల కార్యదర్శి వెంకటేశ్వరరావు పార్టీ సీనియర్ నాయకులు పిల్లి రాజారావు, మండల పార్టీ నాయకులు సలీం, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

కెవిపిఎస్ ఆధ్వర్యంలో ర్యాలీ

ప్రజాశక్తి-గన్నవరం : అంబేద్కర్ జయంతి సందర్భంగా గన్నవరం మండలంలో కెవిపిఎస్, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు దడాల సుబ్బారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాల బాటలో ముందుకు నడవాలన్నారు. బిజెపి మాటల్లోనే కాకుండా చేతల్లో కూడా అంబేద్కర్ ఆశయాలకు తిలోదకాలు ఇస్తుందని విమర్శించారు. చిన్న అవుటపల్లి, గన్నవరం, కేసరపల్లి, ముస్తాబాద్ గ్రామాల్లో అంబేద్కర్ విగ్రహాలకు నాయకులు పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. కెవిపిఎస్ నాయకులు కే.వెంకటేశ్వరరావు, మల్లంపల్లి ఆంజనేయులు, మిరప నాగేశ్వరరావు, కే. రాంబాబు, స్వరూప రాణి, ఏసుదాసు, తాతబ్బాయి, ఫ్రాన్సిస్ తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-కంకిపాడు :** భారత రాజ్యాంగాన్ని పరిరక్షించు కోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పంచకర్ల రంగారావు అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా మండలంలోని కంకిపాడు, గొడవర్రు, కోమటి గుంట తదితర గ్రామాలలో సోమవారం సిపిఎం ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా రంగారావు మాట్లాడుతూ నాడు అంబేద్కర్ రాజ్యాంగాన్ని రూపొందించడం వలన నేడు అనేకమందికి విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు దక్కాయి అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి టి నరేష్ నాయకులు వి శివశంకర్, సిహెచ్ శ్రీహరి ,వి జాన్ మోజేష్, జె రవికుమార్, పాల్గొన్నారు. **ప్రజాశక్తి-ఉంగుటూరు :** భారతదేశం నేటికీ ఐక్యమత్యంతో కొనసాగుతుందంటే దానికి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగమే కీలకమని సిఐటియు జిల్లా నాయకులు బేతా శ్రీనివాసరావు అన్నారు. సోమవారం మండలంలోని సిఐటియు కార్యాలయంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి కార్యక్రమం సందర్భంగా ఆయన చిత్రపటానికి కెవిపిఎస్ నాయకులు కొత్తూరు కిషోర్ పూలమాలవేసి జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో భవనిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు రాజనాల సురేష్ , సూరిబాబు వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కోరం రవి, మురళీకష్ణ, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-మచిలీపట్నంఅర్బన్ :** మచిలీపట్నం అర్బన్ మగ్గాల కాలనీలో అంబేద్కర్ విగ్రహానికి వివిధ సంఘాల నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎల్ఐసి రిటైర్డ్ఎంప్లాయిస్ యూనియన్ అసోసియేషన్ ధనుంజయ రావు, కెవిపిఎస్ జిల్లా నాయకులు చీకటి రాజేష్, మగ్గాల కాలనీ దళిత నాయకులు దార్ల చెన్నకేశవ గాంధీ, కేశవరావు బాలోత్సవ కమిటీ కన్వీనర్ దేవబోయిన వాసు, సిఐటియు జిల్లా నాయకులు పోలి నాయుడు, సిఐటియు మచిలీపట్నం కార్యదర్శి సిహెచ్ జయ రావు ఎల్ఐసి ఎస్సీ ఎస్టీ నాయకులు బండి శ్రీనివాస్ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-కంకిపాడు :** యనమల కుదురు లో అంబేద్కర్ విగ్రహం వద్ద జరిగిన వేడుకల్లో సిపిఎం పెనమనూరు మండల కార్యదర్శి కాసీం విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో సిపిఎం నాయకులు త్రిమూర్తులు, ఎస్కే మస్తాన్, షేక్ ఇబ్రహీం, ఎస్ కే బాబు, పీతా మాధవ తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-ఉయ్యూరు :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగంతోనే బడుగు బలహీన వర్గాల ప్రజలు నేడు స్వేచ్ఛాయుత, అభివద్ధి దశలో ఎదుగుతున్నారని సిపిఎం సీనియర్ నాయకులు రత్నం భాస్కరరావు అన్నారు. ఉయ్యూరులోని స్థానిక 15వ వార్డులో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ప్రముఖ న్యాయవాది సదర్ల ప్రసాదరావు , యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి పీవీ రమణ, ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి బి కీర్తి, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బి రాజేష్, సిఐటియు మండల కార్యదర్శి సజ్జ బాలగంగాధర్, కెవిపిఎస్ మండల నాయకులు ఎం వీరయ్య వై వెంకయ్య బిట్ర శీను పట్టణ పౌరుల సంక్షేమ సంఘం నాయకులు పి లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.


కంకిపాడు మండలంలో...



సారా అనర్థాలపై కళాజాత

ప్రజాశక్తి- హనుమాన్ జంక్షన్ (గన్నవరం) : ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ గన్నవరం పరిధిలో బాపులపాడు మండలం లో గల మడిచర్ల, కొయ్యూరు గ్రామాల్లో నవోదయం 2.0 లో భాగంగా స్థానికులు, గ్రామ పెద్దలు సమక్షంలో కళా జాత ప్రోగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాటు సారాయి వలన కలిగే అనర్థాలు గురించి, నాటు సారాయి సేవించడం, తయారు చేయడం, అమ్మడం చట్ట ప్రకారం నేరం అని వివకరించారు. ఈ ఈ కార్యక్రమంలో గన్నవరం ఎక్సైజ్ సీఐ సురేఖ , ఎస్సై చందా అల్లూరయ్య, ఉయ్యూరు ఎస్సై కళ్యాణి, ఎక్సైజ్ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.



స్వర్ణకుమారికి సత్కారం

ప్రజాశ క్తి - తాడేపల్లి : ఇటీవల మంగళగిరి వ్యవసాయ మార్కెట్ యార్డ్ కమిటీ డైరెక్టర్గా ఎంపికైన ఉండవల్లికి చెందిన వల్లభాపురం స్వర్ణకుమారికి సోమ వారం పలువురు టిడిపి నాయకులు ఆమె నివాసంలో కలిసి శాలువా కప్పి అభినందించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు కొల్లి శేషు, డి జ్యోతి బస్సు, బి కలష్ణకుమారి, జి శ్రీనివాసరావు, జి బస్విరెడ్డి, టి సాంబశివ రావు, జన్న శ్రీనివాసరావు , వి మంజుష, రాయపూడి కిరణ్ తదితరులు పాల్గన్నారు.

సమస్యలు పరిష్కరించాలని ఆటోడ్రైవర్ల వినతి

ప్రజాశక్తి - మంగళగిరి : క్లాప్ ఆటో డ్రైవర్స్ తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గత వారం రోజులుగా క్లాప్ ఆటో డ్రైవర్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో సమ్మె చేస్తున్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా సోమవారం క్లాప్ ఆటో డ్రైవర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి తమ సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రం అందజేశారు. మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలో పనిచేస్తున్న



క్లాప్ ఆటో డ్రైవర్ల కు కు గత రెండు నెలలుగా కాంట్రాక్టర్ వేతనాలు చెల్లించడం లేదు. 16 నెలలుగా పిఎఫ్, ఈఎస్ఐ చెల్లించడం లేదని విన్నవించారు. కనీస వేతనం 24 500 రూపాయలు ఇవ్వాల్సి ఉండగా కేవలం 12500 మాత్రమే ఇస్తున్నారని విన్నవించారు. ఈ సమస్యల పరిష్కరించాలని సమ్మె చేస్తున్నప్పటికీ అధికార యంత్రాంగం, కాంట్రాక్టర్ పట్టించుకోవడంలేదని విన్నవించారు. స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ కూడా పట్టించుకోవడంలేదని విన్నవించారు. ఈ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు డి శివ, కార్యదర్శి ఎం రవి, యూనియన్ నాయకులు ఎం యోహాన్, జై శ్రీకాంత్, వేణు, ఆర్ కఅష్ణ, సిపిఎం సీనియర్ నాయకులు జెవి రాఘవులు, పి బాలకఅష్ణ, సిపిఎం పట్టణ కార్యదర్శి వివి జవహర్లాల్, సిపిఎం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బాలాజీ, వై కమలాకర్, వివిధ ప్రజా సఘాల నాయకులు పాల్గొన్నారు.



మజ్జిగ పంపిణీ

ప్రజాశక్తి- తాడేపల్లి : మట్టల ఆదివారం, అంబేద్కర్ జయంతి పురస్కరించుకొని సోమవారం బాల బాలికలు తాడేపల్లి ఒకటో వార్డునుండి ముగ్గు రోడ్డు వరకు ప్రదర్శన నిర్వహించారు. ఎండ వేడిమి దఅష్టిలో పెట్టుకొని కృష్ణుడి గుడి వద్ద గలఓసీ ఫ్యాన్సీ స్టోర్స్ యజమాని కృష్ణ బాలికలకు మజ్జిగ పంపిణీ నిర్వహించారు. బలబాలికలు ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు.

తాగునీటి సరఫరాకు రేపు అంతరాయం

ప్రజాశక్తి - మంగళగిరి : మంగళగిరి తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కొప్పరావు కాలనీ వాటర్ ట్యాంక్ వద్ద స్లూయిస్ వాల్వ్ మార్పు పనులు చేపట్టడం వలన ఈ నెల 16 తేదీలలో తాగునీటికి అంతరాయం ఏర్పడుతుందని కమిషనర్ ఎస్ ఆలిం భాష సోమవారం తెలిపారు. తాగునీటిని ట్యాంకర్ల ద్వారా అందించడం జరుగుతుంది అని తెలిపారు. ఈ తాత్కాలిక అసౌకర్యాన్ని అర్థం చేసుకుని, మునిసిపల్ కార్పొరేషన్ కు సహకరించాలని సహకరించాలని తెలిపారు. అంతేకాకుండా, ప్రజల అవసరాలను దఅష్టిలో ఉంచుకుని ఈనెల 17వ తేదీ నుండి మళ్లీ సాధారణంగా నీటి సరఫరా కొనసాగుతుందని తెలిపారు.

మతోన్మాదుల నుండి రాజ్యాంగాన్ని కాపాడుకోవాలి

ప్రజాశక్తి - మంగళగిరి : దేశాన్ని పరిపాలిస్తున్న బిజెపి మతోన్మాదుల నుండి భారత రాజ్యాంగాన్ని కాపాడు కోవాలని సిపిఎం సీనియర్ నాయకులు జె.వి.రాఘవులు, సిపిఎం పట్టణ కార్యదర్శి వివి జవహర్లాల్ అన్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా సోమవారం సిపిఎం పట్టణ కమిటీ, కెవిపిఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సిపిఎం గుంటూరు జిల్లా నాయకులు ఎస్ ఎస్ చెంగయ్య, సిపిఎం సీనియర్ నాయకులు పి బాలకృష్ణ,



సిపిఎం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.బాలాజీ, కెవిపిఎస్ పట్టణ కార్యదర్శి వై కమలాకర్, సిపిఎం పట్టణ నాయకులు ఎం చలపతిరావు, కెవిపిఎస్ నాయకులు ఎస్ కోటేశ్వరరావు, ఈ విజయలక్ష్మి, ఈ కాటమరాజు, బి స్వామినాథ్, గోలి దుర్గాప్రసాద్, ఎయిమ్స్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ నాయకులు కే బుజ్జి బాబు, కే రాజమోహన్, ఏ రవికుమార్ పాల్గొన్నారు.

132వ రోజుకు ఎసిసి కార్మికుల దీక్షలు

ప్రజాశక్తి- తాడేపల్లి : మా తాత సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికుడు తుపాకుల నాగేశ్వరరావు చట్టప్రకారం రావాల్సింది నష్టపరిహారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు జోక్యం చేసుకొని ఇప్పించాలని ఆయన మనవరాలు, చిన్నా రి చరిత్ర శ్రీ ఆద్య సోమవారం సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు చేస్తున్న దీక్ష శిబిరంలో దీక్షపరులతో పాటు కూర్చున్నారు. తమకు న్యాయంగా రావాల్సిన బకాయిల కోసం సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు చేస్తున్న రిలే దీక్షలు సోమవారం నాటికి 132 రోజుకు చేరుకున్నాయి. దీక్షలో వై రమాదేవి, టి దుర్గా భవాని, శారద, ఈ సారమ్మ, యు రమణ కూర్చు న్నారు. దీక్షలను యూనియన్ నాయకులు కూరపాటి స్టీవెన్, బి అంకయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి, మంత్రి నారా లోకేష్ జోక్యం చేసుకొని కార్మికుల సమస్య ను పరిష్కరించాలని కోరారు. న్యాయమైన, చట్టబద్ధ మైన ఎ సి సి సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికుల సమస్యను పరిష్కరించి కార్మికవర్గం మన్ననలు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎం ఆశీర్వాదం, వై యహెూశోవ, ఎస్కే కాశి, ఎన్ సుబ్బా రావు, టి నాగేశ్వరరావు, ఆర్ ఇశ్రాయేలు, గురవయ్య, వై సాంబయ్య, వి లక్ష్మి, డి బేబమ్మ, డి సువర్చలాదేవి, ఎస్ కే ఇమాంబి తదితరులు పాల్గొన్నారు.





సమావేశంలో అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

ఫార్మసీ ఆఫీసర్ల పోస్టులు భర్తీ చేయాలి

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ : సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్, జిల్లా కేంద్ర ఆస్పత్రిలలో ఫార్మసీ ఆఫీసర్ల పోస్టులను వెంటనే భర్తీ చేయాలని ఏపీ ఫార్మసీ ఆఫీసర్ల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు జి.కోటేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విజయవాడలోని సిఐటియు కార్యాలయంలో రాష్ట్ర స్థాయి ఫార్మసీ ఆఫీసర్ల సమావేశం సోమవారం జరిగింది. ముందుగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి కోటేశ్వరరావుతో పాటు సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌సిహెచ్ శ్రీనివాస్, ఇతర నాయకులు పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కోటేశ్వరరావు మాట్లాడుతూ...ప్రజా వైద్యంలో ప్రజలకు మెరుగైన సేవలు అందాలంటే సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్, జిల్లా కేంద్రాల్లో ఫార్మసిస్ట్ పోస్టులు పెంచాలని కోరారు.మందులు నిర్వహించడానికి, మందుల నిల్వ చేసేందుకు మోడ్రన్ గోడౌన్స్ సదుపాయాలు కల్పించాలని కోరారు. అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం మహీధర్ రెడ్డి, ఎన్.సిహెచ్. శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి పిహెచ్‌సీలో విలువైన వ్యాక్సిన్ల నిర్వాహణ, పంపిణీ కొరకు రెండో ఫార్మసీ ఆఫీసర్ పోస్టుల ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో అసోసియేషన్ నాయకులు ఎన్.జయలక్ష్మి, యం.మాలతి, బిఎస్.నాయుడు, వివిధ జిల్లాల అధ్యక్షులు కార్యదర్శులు పాల్గొన్నారు.

పారా మిలటరీ అధికారులతో కాన్ఫరెన్స్

ప్రజాశక్తి - జగ్గయ్యపేట :

అంబేద్కర్ జయంతి సందర్భంగా మంగళవారం పార మిలిటరీ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్‌లో జగ్గయ్యపేట ఎంఎల్ఎ శ్రీరాం రాజగోపాల్ తాతయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారిని సమస్యలు అడిగి తెలుసుకున్నారు. స్థానికంగా ఉన్న కొద్దిమంది పారా మిలిటరీ అధికారులు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటాన్ని స్థానిక ఎంఎల్ఎ శ్రీరామ్ రాజగోపాల్‌కు కతజ్ఞతగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజగోపాల్ మాట్లాడుతూ ఈ దేశ రక్షణ కోసం మీరు చేస్తున్న త్యాగానికి ప్రతిరూపం తాము చేయగలిగినంత వరకు చేస్తామని అన్నారు. ఇంకా కొన్ని సమస్యలపై రాష్ట్ర ముఖ్యమంత్రితో మాట్లాడి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలలో వారికి కావలసిన ముఖ్యమైన సమస్యలకు సహాయ సహకారాలను అందేలా తన వంతు కృషి చేస్తానని అన్నారు.

పలు అభివృద్ధి పనులు ప్రారంభం

ప్రజాశక్తి - రెడ్డిగూడెం :

రెడ్డిగూడెం మండలంలో పలు అభివృద్ధి పనులను ఎంఎల్ఎ వసంత వెంకట కృష్ణ ప్రసాదు ప్రారంభించారు. ముచ్చినపల్లి, శ్రీరాంపురం, మద్దులపర్వ, కూనపరాజుపర్వ, రెడ్డిగూడెం, నరుకుళ్ళపాడు, రంగాపురం గ్రామాల్లో నూతనంగా వేసిన సిమెంట్ రోడ్లు, పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు ముప్పిడి నాగేశ్వరరెడ్డి, నాదెండ్ల చెన్నకేశవరావు, పాలంకి మోహన మురళిరెడ్డి, అశోక్ రెడ్డి, ఎంపిడిఒటి.కె.వి.రమణ, రామినేని వీరస్వామినాయుడు పాల్గొన్నారు.

ముగిసిన సాఫ్ట్ టెన్నిస్ టోర్నీ

బాలుర ఛాంప్ గుంటూరు
బాలికల ఛాంప్ ఎన్టీఆర్ జిల్లా
వ్యక్తిగత ఛాంపియన్లుగా ఆరోన్, వైశాలి

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : జిల్లా సాఫ్ట్ టెన్నిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇందిరాగాంధీ మునిసిపల్ కార్పొరేషన్ స్టేడియంలో జరుగుతున్న ఆంధ్రప్రదేశ్ అంతర జిల్లాల జూనియర్ సాఫ్ట్ టెన్నిస్ ఛాంపియన్ షిప్ సోమవారంతో ముగిసింది. బాలుర టీమ్ విభాగంలో గుంటూరు ప్రథమస్థానం, కృష్ణాజిల్లా ద్వితీయ, ఎన్టీఆర్ జిల్లా తృతీయ స్థానాలను కైవసం చేసుకున్నాయి. బాలికల టీమ్ విభాగంలో ఎన్టీఆర్ జిల్లా ప్రథమ, గుంటూరు ద్వితీయ, కాకినాడ తృతీయ స్థానాలను దక్కించుకున్నాయి. బాలుర వ్యక్తిగత విభాగంలో ఎస్.ఆరోన్ రోనాల్డిన్ హో (అనంతపురం), బి.ఎమ్.ఎన్.వి.కార్తీక్ (ఎన్టీఆర్ జిల్లా), ఎమ్.ఎస్.రవి నందన్ (నెల్లూరు), బాలికల వ్యక్తిగత విభాగంలో ఏ.ఎస్.వైశాలి (ఎన్టీఆర్ జిల్లా), ఏ.ఎస్.ఎమ్.వైష్ణవి (ఎన్టీఆర్ జిల్లా), సిహెచ్. చైతన్య శ్రీ (తిరుపతి)లు వరుసగా మొదటి మూడు స్థానాలను కైవసం చేసుకున్నారు. అనంతరం జరిగిన బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ సాఫ్ట్ టెన్నిస్ అసోసియేషన్ చైర్మన్ దారం నవీన్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని విజేతలకు ట్రోఫీ, పతకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో టోర్నీ కార్యనిర్వాహక కార్యదర్శి కె.దిలీప్ ప్రసన్న బాబు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి డి.సుధీర్, జయరావు, శేఖర్, భాను చందర్, తదితరులు పాల్గొన్నారు. అనంతరం రాష్ట్ర జట్లను ఎంపిక చేశారు. **బాలుర జట్టు:** ఎస్.ఆరోన్ రోనాల్డిన్ హెూ (అనంతపురం), బి.ఎమ్.ఎన్.వి.కార్తీక్ (ఎన్టీఆర్ జిల్లా), ఎమ్.ఎస్.రవి నందన్ (నెల్లూరు), పి.వి.చిన్మాన్, ఎస్.ఈశ్వర్ హితేష్, ఎమ్. రేవంత్ (ఎన్టీఆర్ జిల్లా), వి.విజ్ఞానంద రెడ్డి (అనంతపురం), షేక్.తాంజీల్ (కృష్ణాజిల్లా)

బాలికల జట్టు: ఏ.ఎస్.వైశాలి, ఏ.ఎస్.ఎమ్.వైష్ణవి (ఎన్టీఆర్ జిల్లా), సిహెచ్.చైతన్య శ్రీ (తిరుపతి), ఎమ్.మోక్ష (కడప), సిహెచ్.గీత ప్రీతి (కృష్ణాజిల్లా), ఆర్.హసీని (గుంటూరు), జి.నిత్య (ఎన్టీఆర్ జిల్లా), కె.తాను శ్రీ (అనంతపురం).



బాలికల జట్టు



బాలుర జట్టు



నగరంలో రన్ ఫర్ నాలెడ్జి

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : రాజ్యాంగ నిర్మాత బి.ఆర్ అంబేద్కర్ చూపిన మార్గంలో పయనించడంతోపాటు వెనకబడిన వర్గాల అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం ఎంతగానో శ్రమిస్తుందని టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు గొర్తి శ్రీనివాస్ చక్రవర్తి తెలిపారు. గత వైసిపి పరిపాలనలో దళితుల అభివద్ధిని జగన్మోహన్ రెడ్డి పూర్తిగా విస్మరించారని ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగ నిర్మాత బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని ఎన్టీఆర్ జిల్లా ఉపాధ్యక్షులు గొర్తి శ్రీనివాస్ చక్రవర్తి ఆధ్వర్యంలో తుమ్మలపల్లి కళాక్షేత్ర వద్ద నుండి బిఆర్ అంబేద్కర్ స్టాట్యూ వరకు రన్ ఫర్ నాలెడ్జ్ పాదయాత్ర నిర్వహించారు. ఈ పాదయాత్ర కార్యక్రమంలో గొర్తి శ్రీనివాస చక్రవర్తి, డాక్టర్ విశ్వనాథ్ మాట్లాడుతూ అంటరానితనం, కుల నిర్మూలన కోసం అంబేద్కర్ చూపిన మార్గంలో ప్రతి ఒక్కరు పయనించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అర్బన్ మహిళా సమాఖ్య అధ్యక్షురాలు ఖడ్గ రాజు మీనాక్షి పాల్గొన్నారు.

నేలరాలిన మామిడి

ప్రజాశక్తి - మైలవరం : ఆరుగాలం కష్టపడి పండించిన రైతన్న ప్రకృతి ప్రకోపానికి గురవుతున్నాడు. ప్రతి ఏడాదిలాగే ఈ ఏడాది కూడా మామిడిపై రైతులు ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. వారి ఆశలను వమ్ము చేస్తూ. పది రోజుల వ్యవధిలో గత సోమవారం, ఆదివారం రాత్రి వచ్చిన గాలివాన బీపత్సానికి సగానికి పైగానే మామిడి కాయలు నేల రాలాయి. దీంతో పెట్టిన పెట్టుబడులు కూడా రాని పరిస్థితి నెలకొందని రైతులు వాపోతున్నారు.

జిల్లాలో 22,986 హెక్టార్లలో సాగు : జిల్లాలోని 16 మండలాల్లో 22,896 హెక్టార్లలో మామిడిని సాగు చేస్తున్నారు. ఈ ఏడాది పూత ఆలస్యంగా రావడంతో పాటు తెగుళ్ల కారణంగా పూత, పిందే దశలోనే రాలిపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. కాసిన కొద్ది శాతం కూడా ఇటీవల పది రోజుల వ్యవధిలో రెండుసార్లు వచ్చిన ఈదురు గాలులకు ఉన్న కాయలు కూడా నేలరాలాయి. జిల్లాలోని పలు చోట్ల చెట్లు నేలకొరిగాయి. జిల్లాలోని మైలవరం, రెడ్డిగూడెం, జి.కొండూరు, విసన్నపేట, చాట్రాయి, ఏ కొండూరు, తిరువూరు, గంపలగూడెం మండలాల్లో రైతులు తీవ్రంగా నష్టపోయారు.

పెనుగాలులతో తీవ్ర నష్టం

పెరిగిన పెట్టుబడులు : గత ఏడాది కంటే ఈ ఏడాది మామిడికి పెట్టుబడులు పెరిగాయి. ఎకరానికి దుక్కికి, ఎరువులు, పూత రావడానికి మందులు, పిందె కావడానికి, ఆ పిందే నిలవడానికి, తెగుళ్ళకు కలిపి సుమారు 20 వేలకు పైగానే ఖర్చువుతుందని పలువురు రైతులు తెలిపారు. మార్చి నెలలో మామిడి టన్ను లక్షకు పైగానే ధర పలికింది. ప్రస్తుతం కలెక్టర్, రసాలు టన్ను 15 వేల నుంచి 25 వేల లోపే ఉంటుందని రైతులంటున్నారు. ఇటీవల వచ్చిన ఈదురు గాలులకు సగానికి పైగానే మామిడి నేల రాలిందని, దిగుబడి అంతంత మాత్రమేనని రైతులంటున్నారు. ధర కూడా బాగా తగ్గటంతో పెట్టుబడులు కూడా వారి పరిస్థితి నెలకొందని పలువురూ రైతులు వాపోతున్నారు. దిగుబడి తగ్గిన ధర లేకపోవడంతో ఈ ఏడాది మామిడిపై గంపెడు ఆశలతో ఉన్న రైతు నష్టాలనే చవి చూడాల్సి వస్తుంది.



ఈదురు గాలులకు నేలరాలిన మామిడి

తిరువూరు : తిరువూరులో ఆదివారం రాత్రి అకాలంగా ఉదతమైన గాలితో కురిసిన వడగళ్ల వానకు రైతులకు అపార నష్టం వాటిల్లింది. ఈఏడాది అరకొర పంటకు పరిమితమైన మామిడి కాయలు బలమైన ఈదురు గాలులకు పూర్తిగా రాలిపోయి కింద అరబోసినట్లుగా చెట్లకింద ఉండటాన్ని చూసిన రైతులు, చిరు వ్యాపారులు కన్నీరు మున్నీరవు తున్నారు. వ్యవసాయశాఖ అధికారి పద్మ అంచనా ప్రకారం తిరువూరు మండలంలో 1,800 ఎకరాల్లో మామిడి కాయలు నేల రాలగా ఎకరాకు రూ.14,000 నష్టం వాటిల్లింది. 500 ఎకరాల్లో వరి, సుమారు 100 ఎకరాల్లో మొక్కజొన్న పూర్తిగా నేల మట్టమైందని అధికా రులు సూచన ప్రాయంగా చెబుతున్నారు. చేతి కొచ్చిన మామిడి, మొక్కజొన్న, వరికి అపార నష్టం జరగగా కోసి ఆరబోసిన ధాన్యం తడిసి ముద్దయిందని రైతన్నలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మరోపక్క పెద్ద చెట్లు విరిగి విద్యుత్ లైన్లపై పడిపోవడంతో ఆదివారం రాత్రి నుండి తిరువూరు పట్టణం, గ్రామాలు అంధకారంలో ఉన్నాయి. దీంతో కరెంటు తీవ్ర అంతరాయం ఏర్పడటంతో సోమవారం ఉక్కపోతకు ప్రజలు అల్లాడారు. ఖమ్మంపాడు నుండి కంభంపాడు నుండి వచ్చే 33 కెవి విద్యుత్‌లైన్లు పూర్తిగా దెబ్బతిన్నాయి. విద్యుత్తు స్తంభాలపైన, ట్రాన్స్ఫార్మర్లపైన చెట్టు కొమ్మలు విరిగి పడటంతో విద్యుత్తును పునరుద్ధరించడానికి అధికారులు సిబ్బందితో కలిసి కృషి చేస్తున్నారు. సోమవారం మధ్యాహ్నం వరకు కొన్ని ప్రాంతాలకు విద్యుత్తును పునరుద్దించినప్పటికీ అన్ని ప్రాంతాలకు సరఫరా చేయటానికి దెబ్బతిన్న లైన్లు రిపేరు చేయడానికి అధికారులకు ఇబ్బందిగా మారింది. తడిసిన ధాన్యాన్ని, నేల రాలిన మామిడి పంటను పరిశీలించిన తిరువూరు నియోజకవర్గ వైసిపి ఇన్ ఛార్జ్ నల్లగట్ల స్వామిదాస్ రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గడిచిన వారం రోజుల్లో రెండు సార్లు వీచిన బలమైన ఈదురు గాలులకు రైతులు పూర్తిగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. కాకర్లలో నేల రాలిన మామిడి తోటలను పరిశీ లించిన స్వామిదాస్ నియోజకవర్గంలో వరి, మొక్కజొన్న, బొప్పాయి పంటలకు తీవ్ర నష్టం వాటిల్లిందన్నారు. పంట నష్టం అంచనా వేసి, నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

రూ. 25 వేలు ఇవ్వాలి :
పివి .ఆంజనేయులు, జిల్లా రైతు సంఘం కార్యదర్శి



మామిడి పంట చేతికొచ్చే సమయానికి ఈదురు గాలులతో వచ్చిన వర్షానికి మామిడి పూర్తిగా నేలమట్టమయింది. మామిడి రైతును ప్రభుత్వం ఆదుకోవాలి. ఎంత మేరకు నష్టం జరిగిందో నిష్పక్షపాతంగా అధికారులు పరిశీలించి ప్రభుత్వానికి నివేదికను పంపాలి. ఎకరానికి 25 వేలు నష్టపరహారం కింద రైతుకు ఇవ్వాలి.

ప్రభుత్వం ఆదుకోవాలి :
పసుపులేటి పుల్లారావు మామిడి రైతు.
కొత్త నాగులూరు. రెడ్డిగూడెం మండలం



ఏడాది మామిడిపై ఎన్నో ఆశలు పెట్టుకున్నాము. పెట్టుబడి కూడా ఎకరానికి 20 వేలకు పైగానే అయింది. కానీ గాలి దుమ్ములకు మామిడికాయలు నేలరాలాయి. ఎప్పుడూ లేని విధంగా ఈ ఏడాది ఏప్రిల్‌లోనే గాలులు రావడంతో చేతికొచ్చిన పంట నేలపాలైంది. దీంతో పెట్టుబడులు కూడా రావు. ప్రభుత్వం మామిడి రైతును ఆదుకోవాలి.